TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 85 | ఆదివారం, ఏప్రిల్ 19, 2026 , | పేజీలు - 08 వెల : 4/-

# బెంగాల్ లో అధికారం పక్కా వారిదే

## ఆ పార్టీ సీన్ రివర్స్ పబ్లిక్ మూడ్ క్లియర్

**పశ్చిమ బెంగాల్ :**పశ్చిమ బెంగాల్ లో తొలి విడత పోలింగ్ కు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. పోలింగ్ సమీపిస్తున్న వేళ పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అధికారం నిలబెట్టుకొనేందుకు మమతా.. ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో బీజేపీ హోరా హోరీగా ముందుకు వెళ్తున్నాయి.అయితే, బెంగాల్ లో ప్రజలు ఎవరి వైపు... అధికారం ఎవరికి దక్కుతుందనే అంచనాలను ప్రముఖ అధ్యయన సంస్థ ప్రజా నాడి తెలుసుకునే ప్రయత్నం చేసింది. కీలక అంశాలను వెల్లడించింది.



పశ్చిమ బెంగాల్ లో మమత వర్సస్ బీజేపీ పోరు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. 2021 లోనే ఈ రెండు పక్షాల మధ్య రాజకీయ యుద్ధం తారా స్థాయిలో జరిగింది. అప్పటి నుంచే 2026 ఎన్నిక లే లక్ష్యంగా రెండు వైపులా వ్యూహాలు అమలు చేసారు. మమతా తన పాలన వైపే ప్రజలు మొగ్గ చూపుతున్నారనే ధీమాతో ఉన్నారు. అయితే, చొరబాట్లు.. ప్రభుత్వం పైన వ్యతిరేకత.. హిందుత్వ అజెండా తమకు కలిసి వస్తుందని బీజేపీ లెక్కలు వేస్తోంది. ప్రధాని మోదీ సహా ముఖ్య నేతలంతా బెంగాల్ లో ప్రచారం కోసం ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ తరువాత మమతకు అనుకూలంగా ఉన్న పలువురు అధికారులను బదిలీ చేసారు. కాగా.. బెంగాల్ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ఏంటనేది ప్రముఖ ఎన్నికల అంచనా సంస్థ ఎస్ఏఎస్ వెల్లడించింది. 2021 లో ఈ సంస్థ వెల్లడించిన అంచనాలకు తగినట్లుగా దాదాపుగా ఫలితాలు వెల్లడయ్యాయి.ఇక, ఈ సారి ఎన్నికల్లో హోరా హోరీ పోరు ఉన్నా... బెంగాల్ ఓటర్లు మమతకే పట్టం కట్టడం ఖాయమని ఈ సర్వే తేల్చేసింది. బెంగాల్ లో నాలుగు ప్రాంతాల లెక్కన ఈ సర్వే అన్ని వయసు .. వర్గాల వారీగా నిర్వహించింది. అందులో మమతకు చెందిన టీఎంసీ 170 -195 స్థానాలు గెలిచే అవకాశం ఉందని అంచనాగా వెల్లడించింది. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీలో 146 మేజిక్ ఫిగర్. కాగా, బీజేపీకి 107 - 130 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. ఇతరులకు 2-6 వరకు వచ్చే అవకాశం ఉందని వివరించింది. మమత ద్వారానే పశ్చిమ బెంగాల్ గుర్తింపు కొనసాగుతుందని మెజార్టీ ప్రజలు భావిస్తున్నట్లు సర్వేలో తేలింది. ప్రధాని మోదీ, అమిత్ షా మినహా స్థానిక నాయకత్వం పైన బెంగాల్ ప్రజల్లో ఆదరణ కనిపించటం లేదు. బీజేపీ లో ముఖ్య నేతల అంతర్గత కలహాలు పార్టీకి నష్టం చేస్తున్నాయి. దీంతో.. మరోసారి ఖచ్చితంగా మమతా బెనర్జీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని ఈ ఎన్నికల అధ్యయన సంస్థ విశ్లేషిస్తోంది.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్..

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ వినతి



**హైదరాబాద్ :**తెలంగాణలో పారిశ్రావి ుకాబి వృ ధ్కి కొత్త దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. రాష్ట్రాన్ని గ్రీన్ ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఢిల్లీలో జరిగిన ఈ కీలక సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి సహాయ మంత్రి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వివరించారు.ఈ సందర్భంగా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సీఎం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు దేశంలో ఉక్కు కొరతను తగ్గించవచ్చని ఆయన వివరించారు. అంతేకాకుండా పాత వాహనాల స్క్రాప్‌ను ఉపయోగించి ఉక్కును రీసైక్లింగ్ చేసే ఆధునిక పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఇది సర్క్యులర్ ఎకానమీకి బలాన్నిస్తూ, వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే దిశగా కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలానే 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. ఇప్పటికే ఉన్న మౌలిక వసతులు, నైపుణ్య మానవ వనరులు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల హైదరాబాదు దేశ పారిశ్రామిక ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా ఎదగగలదని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను భవిష్యత్ పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.

## ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా

# ద్రోహులుగా మిగిలిపోతాయి

### : కిషన్‌రెడ్డి



**ఢిల్లీ, ఏప్రిల్ 18 :** నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. ఈరోజు(శనివారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు.ఆ బిల్లులో కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి..50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబ oధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన

# బీజేపీ ఎంపీ క్షమాపణ చెప్పాలి

### : హరీష్‌రావు

**జగిత్యాల :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు.తెలంగాణ సమాచారంబీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీ లు



ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మహిళా బిల్లు విషయం లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు.ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.

## ధరణి సమస్యలు భూ-భారతితో పరిష్కారం

### : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ల్యాండ్ వ్యాల్యూ పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.కేబినెట్ విస్తరణపై చర్చధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే పేర్కొన్నారు.

# డీలిమిటేషన్‌ను అందుకే అడ్డుకున్నాం

### : రాహుల్ గాంధీ



**పొన్నేరి:** మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు.తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు.పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు.ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కూటమి రాజ్యసభ అభ్యర్థులు ఖరారు

# అనూహ్య ఎంపిక..!?



**అమరావతి :**ఏపీలో రాజకీయ లెక్కలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. 2029 ఎన్నికలే లక్ష్యంగా పార్టీ లు పావులు కదుపుతున్నాయి. కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కూటమి పార్టీలు రాజ్యసభ అభ్యర్దుల ఖరారు పైన ఒక అంచనాకు వచ్చాయి. ఏపీ నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. అందులో మూడు పార్టీలు సీట్లను పంచుకోవటం పైన లెక్క ఖరారైంది. అదే విధంగా అభ్యర్దులు దాదాపు ఫిక్స్ అయ్యారు.ఏపీ నుంచి రాజ్యసభలో నాలుగు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నాలుగు సీట్లు కూటమి కే దక్కనున్నాయి. దీంతో.. ఈ నాలుగు సీట్లలో రెండు టీడీపీ, బీజేపీ- జనసేన చెరో సీటు దక్కేలా నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం వైసిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని, టిడిపి నుంచి సానా సతీష్ పదవీ కాలం వచ్చే జూన్ 21తో ముగియనుంది. వీరిలో టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో సానా సతీశ్ కు తిరిగి రెన్యువల్ చేయాలని దాదాపు నిర్ణయించారు. టీడీపీకి మరో సీటు దక్కనుంది. ఆ సీటును భారత్ బయోటెక్ సంస్థ అధినేత యల్లా కృష్ణ కు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ.. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. అదే విధంగా బీజేపీ నుంచి ఒక స్థానానికి అవకాశం నట్లు సమాచారం.

## ఇరాన్‌పై మళ్లీ బాంబులు పడతాయ్: ట్రంప్



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ఇరాన్‌తో జరుగుతున్న చర్చలపై మరోసారి కఠిన హెచ్చరికలు జారీ చేసి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తతను పెంచారు. ఆరిజోనాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బుధవా రంలోగా తమతో ఒప్పందం కుదు ర్చుకో వాలని స్పష్టం చేశారు. లేకపోతే మళ్లీ బాం బు దాడులకు దిగుతామని హెచ్చరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఈ నెల 21తో ముగియనుండటంతో ఈ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం, ఒప్పందం కుదరని పక్షంలో కాల్పుల విరమణను పొడిగించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇప్పటికే ఇరు దేశాలు చర్చల దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య కీలక సమావేశం జరగనున్నట్లు సమాచారం. ఈ చర్చలు విఫలమైతే పశ్చిమ ఆసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఇదిలా ఉంటే సముద్ర మార్గాలపై కూడా అమెరికా తన ఒత్తిడిని కొనసాగిస్తోంది. ముఖ్యంగా హ్తీఘ్ శీట ఎశీతీఎబఓ గుండా ఇరాన్ నౌకల రాకపోకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తెలిపారు. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన ఈ మార్గంపై ఉద్రిక్తతలు కొనసాగడం అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# ప్రపంచ వారసత్వ దినోత్సవం!

**-- బమ్మెర పోతనకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారద**



**వరంగల్, ఏప్రిల్ 18 (నమస్తే భారత్ ) :**
ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తెలుగు సాహిత్య శిఖరం, సహజ కవి బమ్మెర పోతనను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
వరంగల్ నగరంలోని పోతన ఆడిటోరియంలో నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు గారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తొలుత బమ్మెర పోతన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన సంస్కృతికి మూలస్తంభాలైన కవులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడంలో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు కీలకమని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు చారిత్రక కట్టడాలే మన నిజమైన ఆస్తి. వీటిని కాపాడుకోవడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన గొప్ప వారసత్వంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున పోతన వంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు అలరించిన విద్యార్థుల పద్య పఠనంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోతన రచించిన భాగవత పద్యాలను విద్యార్థులు మధురంగా ఆలపించి సభికులను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు కో కన్వీనర్ తో పాటు పలువురు విద్యావేత్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహిత్య అభిమానులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో పద్య పఠనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# గంగయ్యకుటుంబ సభ్యులను పరామర్శించినా


**- కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో దేశ తండాసమీపంలో ఇటీవల15-04-2026తారీఖున బుధవారం రాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మరిపెడ మున్సిపాలిటీ సీతారామపురం నికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోర గంగయ్య కు నివాళి అర్పించినకాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ్ రెడ్డి.గంగయ్యకుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకిఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి.తీరని.లోటుగా.మిగిలిపోతుందని నూకల అభినవ్ రెడ్డి పేర్కొన్నారు. బోర గంగయ్యసేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్.పార్టీ.నాయకులుమరిపెడ మాజీ సర్పంచ్ పానుగోత్ రామాలాల్ . తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ .మెంచ్ అశోక్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోడిచర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలు

**గ్రామ కరోబార్ బాలకృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 18:**
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్న నందిగామ మండలం కోడిచర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కరోబార్ బాలకృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కేక్ కట్ చేసి తినిపించి శాలువాతో సన్మానించి గౌస్ పాషా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేపల్లి రవీందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ ఆనంద్ గౌడ్, మరియు డ్రీమ్ టీం మిత్ర బృందం..

# తెలంగాణను అవమానించిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి.

**తెలంగాణ ఆత్మగౌరవాన్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించిన బీజేపీ.**
**తెలంగాణ అంటే త్యాగం...అవమానిస్తే ప్రతిఘటన తప్పదు**
**ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి**



**నమస్తే భారత్' భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**
:అశ్వాపురం మండలం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని
లిఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో పవన్ సాయి మాట్లాడుతూ... దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటం, వేలాది మంది అమరవీరులు త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. ఎవరి దయతో కాదు, వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కళాకారులు, గిరిజనులు, సబ్బండ వర్గాలు చేసిన పోరాటాలతో, బలిదానాలతో సాధించుకున్న హక్కన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య, కానిస్టేబుల్ కృష్ణయ్య, భోజ్యా నాయక్, ప్రవీణ్ నాయక్ వంటి అనేకమంది అమరుల త్యాగాలు ఈ నేల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయిని అలాంటి పవిత్ర పోరాటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత అవివేకమన్నారు. అయన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ పోరాట చరిత్ర తెలియకుండా మాట్లాడిన ఎంపీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లో తెలంగాణపై ఇలాంటి వ్యాఖ్యలు వచ్చినప్పటికీ, తెలంగాణకు చెందిన ఎంపీలు మౌనంగా ఉండడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటే త్యాగం, తెలంగాణ అంటే పోరాటం, తెలంగాణ అంటే స్వాభిమానానికి ప్రతీకని ఆ స్వాభిమానాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సమాజం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. బీజేపీ నాయకులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్ర గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అలాంటి సమయంలో మౌనం అనేది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనన్నారు. బీజేపీ పార్టీ నాయకులు పదేపదే తెలంగాణపై వ్యతిరేక భావజాలాన్ని వ్యక్తం చేస్తూ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పై బీజేపీ పార్టీ కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని మరియు డివి శంకర్రావుని అభినందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్

**- జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి.**





**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**
హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్ మరియు మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంటర్నేషనల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు సన్మానం చేస్తున్న సందర్భంలో మోడెం వంశీకి మరియు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డివి శంకర్రావు సాలువాతో సత్కరించి ఘనంగా అభినందించడం జరిగింది. ఇంతటి విజయాలు సాధించిన వీరిద్దరూ భవిష్యత్తులో కూడా ఇంకా మరెన్నో విజయాలను కూడా సాధిస్తూ ఎంతమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తూ ఇండియాకి కీర్తి ప్రతిష్ఠ తీసుకురావాలని వారి సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్ , జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి, జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి, మరియు జిల్లా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులకు గుర్తింపు లేకపోవడంపై ఆందోళన; సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పణ





**హైదరాబాద్:** ముఖ్య రాజకీయ పరిణామంగా, జగిత్యాల డివిజన్‌కు చెందిన సుమారు 150 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేక్ చాంద్ పాషా నాయకత్వంలో, హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ బోర్డులో సహా నామినేటెడ్ ప్రభుత్వ పదవుల్లో సీనియర్ పార్టీ కార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో వారు లిఖిత పూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రతినిధి బృందంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నాయకులు మరియు గ్రామ స్థాయి కార్యకర్తలు ఉన్నారు. వారు పార్టీకి నిరంతరం సేవలు అందించినప్పటికీ సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేయని లేదా ప్రజా సమస్యలపై పనిచేయని కొందరికి ముఖ్యమైన పదవులు ఇచ్చారని, కానీ సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులను పక్కన పెట్టారని వారు పేర్కొన్నారు. దీంతో పార్టీ సీనియర్ కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగిందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, తాను దాదాపు 30 సంవత్సరాలుగా టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్‌లో పనిచేస్తున్నానని తెలిపారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు మరియు ఎన్ఆర్ఐ సంక్షేమానికి సంబంధించిన అంశాలను నిరంతరం ప్రస్తావిస్తున్నానని చెప్పారు. 2004లో పి. జీవన్ రెడ్డి మరియు మాజీ నిజామాబాద్ ఎంపీ మధు యాస్కీ గౌడ్ ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. అప్పటి నుంచి గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నానని చెప్పారు.
మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో గల్ఫ్ వలస కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. ఇందులో ఎన్ఆర్ఐ బోర్డు ఏర్పాటు, జీఓ నెం. 256 కింద గల్ఫ్ బాధితులకు ?1 లక్ష ఆర్థిక సహాయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ సేవలు, పాస్‌పోర్ట్ సేవల విస్తరణ, మోసపూరిత ట్రావెల్ ఏజెన్సీలపై కఠిన చర్యలు వంటి కార్యక్రమాలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరియు విదేశీ ఉపాధి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో ఎన్ఆర్ఐ వ్యవహారాలు బలోపేతం చేయబడ్డాయి. ఆ సమయంలో తాను ఎన్ఆర్ఐ బోర్డులో పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, అయితే 2009లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణంతో ఆ అవకాశం కోల్పోయానని షేక్ చాంద్ పాషా తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ఎన్ఆర్ఐ బోర్డుకు ?500 కోట్ల కేటాయింపు మరియు విదేశాల్లో మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ?5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు పూర్తిగా అమలు కాలేదని, కేవలం కమిటీలు మాత్రమే ఏర్పాటు చేశారని ఆరోపించారు.
2018లో కాంగ్రెస్ నాయకులు పి. జీవన్ రెడ్డి తదితరులు గల్ఫ్ బాధిత కుటుంబాలకు ?5 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ తరువాత అమలైందని తెలిపారు. 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విదేశాల్లో మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ?5 లక్షల పరిహారం అందించడాన్ని ఆయన అభినందించారు.
అయితే తాను ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించినప్పటికీ కొత్తగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ బోర్డులో తనకు అవకాశం ఇవ్వలేదని షేక్ చాంద్ పాషా నిరాశ వ్యక్తం చేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి లేదా పార్టీ కార్యకలాపాలకు పెద్దగా సహకారం అందించని కొందరికి సభ్యులు, ఉపాధ్యక్షులుగా పదవులు ఇచ్చారని, దశాబ్దాలుగా పనిచేసిన వారిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ విషయంపై పలు లిఖిత పూర్వక ఫిర్యాదులు ఇచ్చినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి తమ సమస్యలను వివరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా కలవలేకపోయినా, వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే షేక్ చాంద్ పాషా రచించిన “గల్ఫ్ గాయం” అనే జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా అందజేశారు. ఆ పుస్తకాన్ని పరిశీలించి గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలను గుర్తిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.
షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, గల్ఫ్ కార్మికుల సమస్యలపై వై.ఎస్. రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, కే. చంద్రశేఖర్ రావు, మెగాస్టార్ చిరంజీవి వంటి నాయకులతో చర్చించినట్లు తెలిపారు. అలాగే గల్ఫ్ వలస కార్మికులకు సంబంధించిన అంశాలపై సీబీఐ, సీఐడీ, ఎన్ఐఏ సంస్థలకు కూడా నివేదికలు అందించినట్లు చెప్పారు.
న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన షేక్ చాంద్ పాషా, తాను రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ మరియు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పని చేశానని తెలిపారు. పనిచేయని వారికి పదవులు ఇచ్చి కష్టపడి పనిచేసిన వారిని పట్టించుకోకపోతే గ్రామ స్థాయి కార్యకర్తల్లో నిరుత్సాహం కలుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, సీనియర్ నాయకుల ఆందోళనలను పరిష్కరించడం మరియు అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించడం పార్టీ ఐక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర భావిస్తున్నారు.

# ఎమ్మార్వో , ఎంపీడీఓ లను శాలువాలతో సన్మానించిన ఉపసర్పంచుల సంఘం






**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
పినపాక మండలం ఉపసర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డిని, ఎంపీడీఓ వెంకటేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... మండలంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి అందుబాటులో ఉంటామని నూతన ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి తెలిపారు .అలాగే భూ సమస్యలపై రైతులు అవస్థలు పడుతున్నారని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయడంతో పాటు నిరంతరం ప్రజల మధ్య ఉండడం వారి ద్వారా సమస్యలు వెలుగులోకి వస్తాయని వాటిని పరిష్కరించే దిశగా ప్రయాణిస్తామన్నారు. ముఖ్యంగా ఈ ఎండాకాలం గ్రామ పంచాయితీ లలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. అలాగే మండల అభివృద్ధి కై తన వంతు కృషి చేస్తానని, మండల స్థాయి అధికారులమంతా కలిసి సమన్వయంతో పని చేసి జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన ఉపసర్పంచుల సంఘంకు ఎంపీడీవో శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు దాట్ల రాజేష్, ఉపాధ్యక్షులు అచ్చా నవీన్, ప్రధాన కార్యదర్శి కోడం రామ్మోహన్, కోశాధికారి నిట్టా శిరీష,ఆరె స్రవంతి, సహాయ కార్యదర్శి కొమరం ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆరె నవీన్, నిట్టా వెంకటేశ్వర్లు దితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌర వాణి కించపరిచిన తేజస్వి సూర్యనూ సస్పెండ్ చేయాలి

**- సిపిఐ(మం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బాణాల రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధు పాల్గొని మాట్లాడుతూ, భారత పార్లమెంటులో చట్టబద్ధంగా చేసి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన విధానాన్ని కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు ప్రాంతానికి చెందిన ఎంపీ తేజస్వి సూర్య భారత్,పాకిస్తాన్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి పాల్పడడం లాంటిదేనని మధు వివరించారు, తెలంగాణ ఆత్మగౌరవాన్ని పార్లమెంటు సాక్షిగా అవమానించినట్లేనన్నారు, తెలంగాణ అంటే ఎంతోమంది అమరుల త్యాగం,తో సాధించుకున్న విజయమని ఆయన గుర్తు చేశారు, దాదాపు1200 వందల మంది ప్రాణ త్యాగాలతో తెలంగాణ వచ్చిందని మరొకసారి గుర్తు చేశారు, బిజెపి ప్రభుత్వం ఎప్పుడైనా సౌత్ ఇండియా రాష్ట్రాలకి, వ్యతిరేకమని కుండా బద్దలు కొట్టారు, భారత పార్లమెంటులో, ప్రత్యేక మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరం ఏమి లేదన్నారు, గతంలో ఆర్జేడీ మహిళా బిల్లు పెట్టారు, ఆమోదం పొందినదాని గుర్తు చేశారు, మహిళా బిల్లు షాక్ తో ది లిమిటేషన్ పద్ధతిలో 131వ రాజ్యాంగ రాజ్యాంగ సవరణ ద్వారా దక్షిణ భారతదేశానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు, డీలిమినేషన్ పద్ధతిలో పార్లమెంట్లో ఆమోదం పొందాలంటే 1/3 వా మెజార్టీ అవసరం కావాలన్నారు, కానీ ఆ మెజార్టీ ఎక్కడ కూడా బిజెపి సాధించలేక పోయిందని వివరించారు, మొత్తం ఓటింగ్ లో పాల్గొన్న ఎంపీల సంఖ్య 478 అయితే,బిల్లు ఆమోదం పొందడనికి కావలసిన ఓట్లు 358,అనుకూలంగా వచ్చిన ఓట్లు, 298 వ్యతిరేకంగా వచ్చిన ఓట్లు 230 అని వివరించారు, ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారతదేశం మీద కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో దక్షిణ భారత దేశంలో పెద్దమధ్యంలో ఉద్యమాలు వస్తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ బాణాలు రాజన్న, మండల కమిటీ సభ్యులు ఐద్వా మండల కార్యదర్శి దంతు మమత, బోడపట్ల రాజశేఖర్, అందాల రమేష్ పాల్గొన్నారు

# “చిన్నారుల ఆరోగ్య రక్షణలో ముందంజ”

- జడ్జి శివ నాయక్ కట్టుదిట్టమైన చర్యలు...
- శిశు మందిరం పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...
- వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యానికి ఇక బ్రేక్...






**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**
చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాచలం వారు “శిశు మందిరం “పరిసరాల్లో పెరుగుతున్న అస్వచ్ఛతపై మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ , భద్రాచలం జడ్జి శ్రీ శివ నాయక్ స్పందించారు. శిశు మందిరం సమీపంలో ఉన్న పండ్ల దుకాణాల వద్ద పేరుకుపోతున్న వ్యర్థాలు చిన్నపిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాయని గుర్తించి, స్వయంగా పరిస్థితిని సమీక్షించారు.చిన్నారులు శ్వాసించే గాలిలోనే దుర్వాసన కలగడం, వ్యాధులు వ్యాపించే అవకాశాలు పెరగడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత దుకాణ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పండ్ల వ్యర్థాలను రోజువారీగా తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.“చిన్నారుల ఆరోగ్యం కంటే ముఖ్యం మరేదీ లేదు. బాధ్యతారాహిత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు,” అని జడ్జి శివ నాయక్ స్పష్టం చేశారు. సూచనలు పాటించని యజమానులపై గ్రామపంచాయతీ సహకారంతో నిరంతర తనిఖీలు నిర్వహించి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలో పరిశుభ్రత, ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో జడ్జి శివ నాయక్ పాత్ర ప్రశంసనీయం. చిన్నారుల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న నిబద్ధత స్థానిక ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ కూడా ముందుండగలదని ఆయన చర్యలు మరోసారి చాటి చెబుతున్నాయి.ఈ కార్యక్రమం ద్వారా శిశు మందిరం పరిసరాల్లో శుభ్రత పెరగడంతో పాటు, వ్యాపార వర్గాల్లో బాధ్యతా భావం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ వక్రబుద్ధి తోలుపునూరి రమేష్ గౌడ్ తీవ్ర ఆరోపణలు

**---తోలుపునూరి రమేష్ గౌడ్**
**బిజెపి ఓ.బి.సి మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్**
**మహంకాళి సికింద్రాబాద్ జిల్లా**



**నమస్తే భారత్ :-హైదరాబాద్** మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి ఓ.బీ.సీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్, మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశపూర్వకంగా ఆపేసిన కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శించారు. దక్షిణాది అన్యాయం అనే మూర్ఖ వాదన తో మహిళలకు చేసిన భయంకర అన్యాయాన్ని కపటంగా సమర్థిస్తూ, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలకు మహిళలకు ఎన్ని సీట్లు కేటాయించారో కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని, లేకపోతే వారి మొండి ముఖం బయటపడుతుందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు నిజాయితీగా న్యాయం చేయడానికి బిల్లును ఆమోదించిన చర్యను రమేష్ గౌడ్ ప్రశంసించారు. కానీ, దీనికి కూడా కాంగ్రెస్ వ్యతిరేకించడం వారి మహిళా వ్యతిరేక వైరుధ్యాన్ని స్పష్టం చేస్తోందని ఆయన అన్నారు. మహిళలకు అతిపెద్ద మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, బిజెపి త్వరలోనే మహిళా రిజర్వేషన్లను తప్పకుండా పూర్తిగా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు.మహిళా లోకం మా వెన్నంటే ఉంటే, ఎవరూ మాకు తట్టుకోలేరు అని ఆయన ధైర్యంగా ప్రకటించారు.రాజ్యాంగం పేరిట ప్రజలను మోసం చేస్తూ, కేవలం రెండు-మూడు రాష్ట్రాల్లో పదవులు వున్న కాంగ్రెస్ త్వరలో అవి కూడా చేజారిపోతారని రమేష్ గౌడ్ హెచ్చరించారు. పార్లమెంట్‌లో బిల్లుకు వ్యతిరేకించి విజయం సాధించాము అని అహంకారం చెప్పుకోవడం సిగ్గుచేటు మాత్రమేనని, ప్రజలు దీన్ని మరచరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బిజెపికి బలం లేదని కాంగ్రెస్ కలలు కనుక్కుంటున్నారా ఇద్దరు కేంద్ర మంత్రులు ( కిషన్ రెడ్డి, బండి సంజయ్), రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, 8 ఎంపీ లు , 8 ఎమ్మెల్యేలు, నమ్మకమైన మహిళా కార్యకర్తలు, పార్టీ అంటే ప్రాణమిచ్చే అసలైన కార్యకర్తలు మాతోనే ఉన్నారని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్-కూటమి మహిళా రిజర్వేషన్‌పై చేసిన దారుణ అన్యాయాన్ని వివరిస్తామని ఆయన ప్రకటించారు. బిజెపి మహిళల హక్కుల కోసం ఎప్పటికీ పోరాడుతుందని, మళ్లీ వచ్చే సమావేశంలో కూడా మేము మహిళా బిల్లు పెడతామని అప్పుడు కాంగ్రెస్ కు మా బలం చూపుతామని అన్నారు కోట్లాదిమంది మహిళలకు అన్యాయం జరిగిందని దేశంలోని మహిళలందరినీ ఏకం చేసి దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెస్కు మహిళా ఓటు రాకుండా చేస్తామని తోలుపునూరు రమేష్ గౌడ్ అన్నారు ఇది మీరు సాధించిన విజయం లా చెప్పుకుంటున్నారు కానీ ఇది మహిళలకు జరిగిన అన్యాయంగా మహిళా బిల్లు వచ్చే వరకు మేము ఊరుకునే పరిస్థితి లేదు కాంగ్రెస్కు వారి అనుకూల పార్టీలకు మహిళలకు అన్యాయం జరుగుతే ఎలా ఉంటుందో చూపెడతామని అన్నారు.


# బూర్గుల ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ కాలేయ దినోత్సవం

**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే లలితాదేవి**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్18:**ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో ఒకటి కాలేయం (లివర్ )అని ఇది శరీరంలో అనేక ముఖ్యమైన జీవక్రియలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుంది మనం తీసుకునే ఆహారము నీరు ఔషధాలు వంటి అన్ని పదార్థాలను శుద్ధి చేయడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుంది ఇది 500 పైగా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుందని,తెలిపారు కాలేయానికి ప్రత్యేకంగా పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం కలగవచ్చు, ముఖ్యంగా కాలేయం దెబ్బతిన్న ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని నిశ్శబ్దహంతకుడు అని పిలుస్తారు.ప్రస్తుతం కాలేయ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయిమద్య సేవనం మాత్రమే కాకుండా అధిక కొవ్వు వున్న ఆహారము ,జంక్ ఫుడ్ ,వ్యాయామం లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి కారణంగా “నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ “ కేసులు కూడా ఘననీయంగా పెరుగుతున్నాయి అని ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కే లలిత అదేవి తెలిపారు.ప్రతిరోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు వ్యాయామం చేయాలి ,సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి ,జంక్ ఫుడ్ అధిక కొవ్వు పదార్థాలు ,చక్కెర పానీయాలు,తగ్గించాలి .మద్యపానం పూర్తిగా నివారించాలి ,తగినంత నీరు తాగాలి ,ఏడాదికి ఒకసారి కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి .హెపటైటిస్ బి వంటి వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి.“మంచి అలవాట్లు - పటిష్టమైన కాలేయం”అని నినాదంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో పౌరుల ఆరోగ్యమే కీలకమని, కాలేము మన శరీరంలోని నిశ్శబ్ద ఇంజన్ వంటిదని, అది ఎంత స్మూత్ గా రన్ అయితే, మన జీవితం అంతా కాలం సాఫీగా సాగుతుందని, ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా శారీరక తమ చేస్తూ మన కాలేయాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేద్దాం. కాలేయ రక్షణ జీవన రక్ష అని గుర్తిద్దామని రంగారెడ్డి జిల్లా డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు, బూర్గుల వైద్యాధికారి డాక్టర్ రఘురాం, డాక్టర్ జయప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణి స్టాఫ్ నర్స్ సునీత ఫార్మసిస్ట్ రాజశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రెడ్డి నాయక్ ఏసి సిబ్బంది పాల్గొన్నారు

# మినీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు. ఆహ్వానం.ప్రాంతీయ సమన్వయ పి.రత్నకుమారి



**నమస్తే భారత్ :-మరిపెడ** తెలంగాణ గిరిజన మినీ గురుకులంలో (బాలికల) మరిపెడ మండలం మరియు కొత్తగూడ - గంగారాం ఉమ్మడి మండలం గోవిందాపూర్ పరిధి ప్రాంతం వారికి 2026-27విద్యా సంవత్సరమునకు 1 తరగతి (ఆంగ్ల మాధ్యమం) ప్రవేశాలకు 6 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలకు 1 తరగతికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రాంతీయ సమన్వయ పి.రత్నకుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.
మరిపెడ మినీ గురుకులం 1 తరగతిలో 30 సీట్లు , మరియు బ్యాక్లగ్ వేకెన్సీలు 2 వతరగతిలో 04 సీట్లు , 5 వతరగతిలో 05 సీట్లు, కలవని, గోవిందాపూర్ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లు , మరియు బ్యాక్లాగ్ వేకెన్సీలు 5 వతరగతిలో 20 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.మినీ గురుకులం ఉన్న మండలంలో వాళ్లకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సీట్ల ఎంపిక విధానం పి ఓ ఐ టి డి ఏ ఎటురునాగారం సమక్షంలో లాటరీ తీయబడునని ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజనం వసతి , నోటు పుస్తకాలు మరియు బెడ్ షీట్స్ దుస్తులు మరియు టెక్స్ట్ బుక్స్ తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. తేది.19.04.2026 నుండి 05.05.2025 లోపు మండల మరియు ఇతర మండలాలకు చెందిన వారు నేరుగా మినీగురుకులం లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు హెమ్ మినీ గురుకులంని నేరుగా సంప్రదించగలరని అన్నారు.

# గీతాంజలి స్కూల్ లో విద్యార్థులకు అవార్డుల పంపిణీ

**అత్యధిక అవార్డులు పొందిన-వల్లభనేని వేదశ్రీ**
**నర్సంపేట ఏప్రిల్ 18 (నమస్తే భారత్ ) :**




ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జీవితంలో ఏదో ఒకటి సాధించాలని ప్రతి ఒక్కరి స్వప్నం. అలాంటి వారిలో విద్యార్థులు ఇంకా ఎక్కువగా సాధించాలని ఆశిస్తారు. అలాంటి వారి స్వప్నాలను గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నెరవేర్చడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం చివరి రోజును పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు విభాగాల వారీగా అవార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహుమతులు అనేవి మన బాధ్యతను మరింత పెంచుతాయని బహుమతులు అందుకున్న ప్రతి ఒక్క విద్యార్థి వాటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించి మరెన్నో బహుమతులను పొందాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం రాజేష్ మాట్లాడుతూ ఈ అవార్డు పంపిణీ కార్యక్రమం సర్వసాధారణంగా నిర్వహించకుండా ప్రతి తరగతిలో ఉండే ఒక్కో విద్యార్థికి ఒక్కో కళా ఉంటుంది వారికి ఏ విభాగంలో ఆసక్తి ఉండి రాణిస్తున్నారో గుర్తించి వారికి తగిన విధంగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కనుక మీలో ఉన్న ప్రతిభకు సాన పెడితే మీరు అద్భుతాలు సాధిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులు కనబరిచిన ప్రతిభను కొనియాడారు. కార్యక్రమం అనంతరం అందరూ విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపారు. విద్యా సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ వచ్చే విద్యా సంవత్సరం ఇంకా ఎన్నో అనుభూతులను పంచుతుందని ఆశిస్తూ భారమైన హృదయాలతో ఎవరి గమ్యేస్తానాలకు వారు వెడలిపోయారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

**డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం ఆలస్యం చేసే ప్రయత్నమే**
**మరిపెడ మున్సిపల్ ఛైర్పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**
2023లో పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని మున్సిపల్ ఛైర్పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు . మహిళలకు లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ చట్టాన్ని ఆలస్యం చేయడం మహిళల రాజకీయ హక్కులను వాయిదా వేయడమేనని మహిళా రిజర్వేషన్ బిల్లును జనగణన మరియు డీలిమిటేషన్ ప్రక్రియలతో అనుసంధానం చేయడం వల్ల అమలు మరింత ఆలస్యం అవుతుందని విమర్శించారు. ఇప్పటికే పార్లమెంట్ ఆమోదం పొందిన చట్టాన్ని వెంటనే అమలు చేయకుండా వివిధ ప్రక్రియల పేరుతో వాయిదా వేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు.అదే విధంగా, డీలిమిటేషన్ ప్రక్రియను మహిళా రిజర్వేషన్‌తో అనుసంధానం చేయడం వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందనే సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన నూటికి నూరు పాళ్ళు వాస్తవమని దేశవ్యాప్తంగా అభిప్రాయం వ్యక్తమవుతుందని అన్నారు.. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందంజలో ఉన్న కొన్ని రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని పలు వర్గాలు ఇప్పటికే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని, మహిళల హక్కుల విషయంలో ఆలస్యం చేయడం ప్రజాస్వామ్యానికి అనుకూలం కాదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు కూడా మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో స్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు

# టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నమస్తే భారత్ :-మహబూబాబాద్**
ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో జర్నలిస్ట్ లకు, వారి కుటుంబసభ్యులకు, బంధు, మిత్రులకు.టియ డబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్.జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి తెలిపారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ. ఉచితవైద్యశిబిరాన్ని విజయ్ గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ వారి సహకారంతో.టియుడబ్ల్యూజే(ఐజేయు) నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీస్ట్ డాక్టర్ విజయ్ రాంపల్లి తోపాటు పలువురు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా లివర్ పనితీరు, కొవ్వుశాతం, భవిష్యత్తు ప్రమాదాలను తెలిపే సుమారు రూ.7వేల రూపాయల విలువైన ఫైబ్రోస్కాన్ పరీక్ష ను ఈ..శిబిరంలో పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని టియుడ బ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ.అవకాశాన్ని ప్రతిఒక్కరూవినియోగించుకోవాలని సూచించారు. ఫైబ్రోస్కాన్ పరీక్ష చేయిం చుకునేవారు, పరీక్షకు నాలుగుగంటల ముందునుంచి ఏమి తినకుండా ఉండాలని వైద్యులు సూచించారు.

# వెంకట్ రాముడు మరియు శంకరమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన

**పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి**





**తుగ్గలి ఏప్రిల్ 18 (నమస్తే భరత్):-**తుగ్గలి మండల కేంద్రంలోని వెంకట్ రాముడు మరియు శంకరమ్మ మృతులు పట్ల తుగ్గలి నవీన్ రెడ్డి సంతాపం తెలిపారు. శనివారం వెంకట్ రాముడు మరియు శంకరమ్మ,భౌతిక కాయాన్ని తుగ్గలి నవీన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తుగ్గలి నవీన్ రెడ్డి తెలిపారు. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్



**ఖానాపురం (నమస్తే భారత్ ) :**
ఖానాపురం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో కొనసాగుతున్న మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన చైర్మన్ సెంటర్లో బస్తాల కొరత ఉందని తెలపడంతో వెంటనే స్పందించిన ఆయన సమేత మార్క్ ఫెడ్ డిఎం సందీప్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే ఖానాపురం మండల కేంద్రంలోని మొక్కల కొనుగోలు కేంద్రానికి 20వేల భారధాన్ బస్తాలు దిగుమతి చేయాలని తెలుపుతూ ఎగుమతులను వేగవంతం చేయాలని సూచించారు. రైతులు ఎవరు ఆందోళనకు గురికా వద్దని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో రైతులు పండించిన మొక్కజొన్నలు చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్రెడ్డి, చలిగంటి మల్లికార్జున్, శాఖమూరి ముఖేష్,కందుల సాంబయ్య, పల్లాటి శ్రీను, సొసైటీ సీఈవో ఆంజనేయులు తోపాటు సిబ్బంది, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల బిల్లును ఎవరు అడ్డుకుంటారు?

--- ప్రజాస్వామ్యంలో సగం వాణిని ఎందుకు వినిపించనివ్వడం లేదు?
భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్దది అని మనం గర్వంగా చెప్పుకుంటాం. కానీ ఒక ప్రశ్నను మనస్ఫూర్తిగా అడిగితే ---
ఈ ప్రజాస్వామ్యంలో మహిళల స్వరం ఎంతవరకు వినిపిస్తోంది?
ఇది కేవలం గణాంకాల ప్రశ్న కాదు. ఇది న్యాయం, సమానత్వం, మరియు సమాజ నిర్మాణానికి సంబంధించిన ప్రశ్న.
1996లో మొదటిసారి మహిళల రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశించినప్పటి నుంచి, ఇది ఎన్నో సార్లు చర్చకు వచ్చింది.
ప్రతి సారి ఆశలు రేపి, చివరికి వాయిదా పడింది.
ఇది ఒక యాదృచ్ఛికం కాదు --- ఇది ఒక వ్యవస్థాత్మక ఆలస్యం.
సమస్య ఎక్కడ ఉంది?
భారతదేశంలో మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నారు. కానీ పార్లమెంట్, అసెంబ్లీలు వంటి నిర్ణయాధికార వేదికల్లో వారి ప్రాతినిధ్యం మాత్రం ఆ స్థాయిలో లేదు.
ప్రశ్న ఇదే:
సంఖ్యలో సగం ఉన్నవారు, నిర్ణయాల్లో ఎందుకు సగం లేరు?
ఈ అసమానతకు కారణాలు అనేకం:
రాజకీయ పార్టీలలో టికెట్ల కేటాయింపులో అసమానత
కుటుంబ ఆధారిత రాజకీయ వ్యవస్థ
ఆర్థిక, సామాజిక అడ్డంకులు
మరియు ముఖ్యంగా --- అధికారాన్ని పంచుకోవాలనే మనస్తత్వం లోపం
ఇవి అన్ని కలిసి మహిళల రాజకీయ ప్రవేశానికి అడ్డంకులు అవుతున్నాయి.
వ్యతిరేక వాదనలు --- ఎంతవరకు నిజం?
మహిళల రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కొన్ని వాదనలు వినిపిస్తాయి:
“రిజర్వేషన్ అవసరం లేదు”
“సామర్థ్యం ఉన్నవారు స్వయంగా వస్తారు”
“ఇది పురుషులకు అన్యాయం”
ఈ వాదనలు వినడానికి సరైనవిగా అనిపించవచ్చు. కానీ లోతుగా చూస్తే, ఇవి అసంపూర్తి వాదనలు.
ఎందుకంటే ---
సమాన అవకాశాలు లేని సమాజంలో ‘సామర్థ్యం’ గురించి మాట్లాడటం తార్కికంగా తప్పు.
ఒకరికి మార్గం సులభంగా ఉంటే, మరొకరికి అదే మార్గం అడ్డంకులతో నిండిపోతే, ఇద్దరినీ ఒకే ప్రమాణంతో కొలవడం న్యాయం కాదు.
గ్రాస్‌రూట్ స్థాయిలో వచ్చిన మార్పు
స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత జరిగిన మార్పును మనం ప్రత్యక్షంగా చూశాం.
గ్రామ పంచాయతీల నుంచి మున్సిపాలిటీల వరకు మహిళలు నాయకత్వం వహించారు.
వారి నిర్ణయాల్లో పారదర్శకత, సామాజిక బాధ్యత, మరియు ప్రజల సమస్యలపై స్పందన ఎక్కువగా కనిపించింది.
ఇది ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది:
అవకాశం ఇస్తే మహిళలు నాయకత్వాన్ని సమర్థవంతంగా నిర్వహించగలరు.
అయితే అదే అవకాశాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఇవ్వడానికి ఎందుకు వెనుకడుగు?
అసలు అడ్డంకి --- వ్యక్తులా? లేక వ్యవస్థా?
ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న వస్తుంది:
మహిళల బిల్లును నిజంగా ఎవరు అడ్డుకుంటున్నారు?
ఇది వ్యక్తుల గురించి కాదు.
ఇది ఒక వ్యవస్థ గురించి.
పార్టీల్లో అంతర్గత రాజకీయాలు
టికెట్ కేటాయింపులో ఉన్న అసమానతలు
అధికారాన్ని పంచుకోవాలనే ఇష్టంలేకపోవడం
మరియు సంప్రదాయ పితృస్వామ్య దృక్కోణం
ఇవి అన్నీ కలిపే ఈ బిల్లుకు అడ్డంకులుగా మారుతున్నాయి.
రిజర్వేషన్ --- ఉపకారమా? హక్కా?
మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం ఒక దానం కాదు.
అది ఒక రాజ్యాంగబద్ధమైన హక్కు.
ప్రజాస్వామ్యం అంటే ప్రతి వర్గం స్వరం వినిపించే వ్యవస్థ.
అయితే ఆ స్వరంలో మహిళల భాగం బలంగా లేకపోతే, అది పూర్తి ప్రజాస్వామ్యం కాదు.
ఆలస్యం వల్ల నష్టమేమిటి?
ఈ బిల్లు అమలులో ఆలస్యం కేవలం రాజకీయ అంశం కాదు ---
ఇది సమాజ అభివృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది.
మహిళల సమస్యలు సరైన ప్రాధాన్యం పొందవు
విధానాలు సమగ్రంగా ఉండవు
సమాజంలో అసమానతలు కొనసాగుతాయి
అంటే ---
మహిళల ప్రాతినిధ్యం లేకపోవడం దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేస్తుంది.
ఇక ముందుకు ఎలా?
ఇప్పుడు అవసరం ఏమిటంటే:
రాజకీయ పార్టీల్లో మహిళలకు సమాన అవకాశాలు
చట్టపరమైన బలమైన అమలు వ్యవస్థ
సామాజిక దృక్కోణంలో మార్పు
మరియు మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించే విధానాలు.. గత ముప్పై సంవత్సరాలుగా చూస్తే మహిళా బిల్లు తప్ప మిగతావి ఆమోదం చెందుతూనే ఉన్నాయి. అధికార కూటమి సీట్ల పెంపు అంశాన్ని జోడించకుండా ఉండి, ఓబీసీ రిజర్వేషన్ తెలిస్తే బాగుండేది. ప్రతిపక్షాలు దీనికి ముగింపు పలికితే బాగుండేది. క్రికెట్లో ఆఖరి బంతికి ఓడిపోయినట్టుగా ఉంది మహిళా రిజర్వేషన్ పరిస్థితి. నిజంగా రాజకీయ పార్టీలన్నింటికి చిత్తశుద్ధి ఉంటే వాళ్ళ పార్టీ అభ్యర్థులుగా ముప్పై మూడు శాతం మహిళలను నిలబెట్టాలి. ఆ పని చేయవు. అధికార కూటమి, ప్రతిపక్ష కూటమి రాజకీయ చదరంగంలో మహిళలు పావులుగా మారుతున్నారు.
--- ఒక స్పష్టమైన పిలుపు
ఇక ప్రశ్న “బిల్లు ఎప్పుడు వస్తుంది?” కాదు.
ప్రశ్న ---
“మనం ఇంకా ఎంతకాలం వేచి చూస్తాం?”
మహిళల భాగస్వామ్యం పెరగడం కేవలం మహిళల అభివృద్ధి కాదు.
అది దేశ అభివృద్ధికి పునాది.
ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ---
అందరి స్వరం వినిపించాలి.
అందులో మహిళల స్వరం అర్ధం కాదు ---



అది సగం.మధుబాబు చికిలే, సామాజిక శాస్త్రవేత్త..

# ఘనంగా కొత్తపల్లి గ్రామ ఆడపడుచులకు శ్రీమంతం కార్యక్రమం: సర్పంచ్ ఆర్. నర్సిములు





**నమస్తే భరత్ / ఉట్కూర్ మండలం**
నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రములో పోషణ పక్షము 2026 కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో నమోదైన గర్భిణీలు బాలింతలు హాజరు కావడం జరిగినది. గర్భిణీలకు శ్రీమంతం చేయడం జరిగినది. బాలింతలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో గ్రామ సర్పంచ్ నరసింహులు మరియు ఉప సర్పంచ్ మమత అదేవిధంగా వార్డు సభ్యులు వివరించడం జరిగినది. గర్భిణీ స్త్రీలు సమతుల్యత ఆహారము పోషకాహారము తీసుకోవాలని సూచించడం జరిగినది. పుట్టబోయే పిల్లలు ఎదుగుదల శారీరక మానసిక అభివృద్ధి చెందాలంటే తల్లులు బలిష్టమైన ఆహారం తీసుకోవాలి ప్రోటీన్ ఆహారం తీసుకోవాలి. పిల్లలు ప్రతిరోజు పాలు తాగాలి పాలలో క్యాల్షియం ప్రోటీన్ విటమిన్లు ఉంటాయి ఇవి ఎముకలు దృఢంగా ఉండడానికి సహకరిస్తాయి మరియు రోగ నిరోధకాన్ని పెంచుతాయి. పప్పులో ప్రోటీన్ పీచు ఐరన్ కార్బోహైడ్లు ఉంటాయి ఇవి శరీరాన్ని బలంగా ఉంచుతుంది రక్తహీనతను తగ్గిస్తుంది రోజు పెద్దలు ఒక కప్పు తీసుకోవాలి పిల్లలు అరకప్పు తీసుకోవాలి. పిల్లలు పెద్దలు రోజు కనీసం ఒక గుడ్డు తీసుకోవాలి గుడ్డులో ప్రోటీన్ ఎక్కువగా ఉండి కొవ్వు తక్కువగా ఉంటుంది గుడ్డు తింటే శరీరానికి బలం లభిస్తుంది కంటికి కంటి చూపుకు సహకరిస్తాయి. అలాగే మన గ్రామ ఆడపడుచులకు శ్రీమంతం ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మన గ్రామ ఆడపడుచులకు సర్పంచ్ స్వంత నిధులు వెచ్చించి గర్భిణీ స్త్రీలకు చీర సారె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం కు ఉప సర్పంచ్ మమత, వార్డ్ మెంబర్లు టి. రామాంజనేయులు సి. అరుణ పాల్గొన్నారు.

# టీఎన్జీవో షాద్ నగర్ తాలూకా ఎన్నికల నిర్వహణ










**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్18:**శనివారం షాద్ నగర్ తాలూకాలోని పెంచనర్స్ భవన్లో,షాద్ నగర్ తాలుకా తెలంగాణ నాన్గజిరేడ్ ఆఫీసర్స్ యూనియన్ ఎన్నికలు నిర్వహించడం జరిగినది. అధికారిగా ఈ ఎలక్షన్ ఎన్నికల అధికారిగా శ్రీ పాలు బాయ్ ఈశ్వర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా శ్రీ శ్రీనివాస్ యశ్వంత్ ,శ్రీ రంగయ్య ఆనంద్ సింగ్ పాల్గొనడం జరిగింది. సమావేశంలో షాద్ నగర్ తాలూకాలో కొత్త టీఎన్జీవో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. షాద్ నగర్ తాలూకా టిఎన్జీవో ప్రెసిడెంట్ గా జె .శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్, జనరల్ సెక్రటరీ శ్రీహరి వీఆర్వో టీఎన్జీవో ముఖ్య సలహాదారుగా లైబ్రేరియన్ శ్రీనివాసరాజు, వైస్ ప్రెసిడెంట్ గా ఫార్మసిస్టు రాజశేఖర్ , ట్రెజరర్ గా మహేందర్ గౌడ్ , జాయింట్ సెక్రటరీగా డి విజయలక్ష్మి ఐసిడిఎస్, పబ్లిసిటీ సెక్రటరీగా ప్రసన్న లత సబ్ రిజిస్టర్ ఆఫీసర్ ఆఫీస్, ఈసీ నెంబర్ గా ఎస్ రజని మరియు మీ నరసింహనిఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ ఎలక్షన్ ఆఫీసర్ ఈశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. నామినేటెడ్ పోస్టుగా హరీష్ రాజు చరణ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవో నూతన ప్రెసిడెంట్ జై.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు జరిపించి ఎన్నిక నియమాక పత్రాలు అందించిన రంగారెడ్డి జిల్లా యూనియన్ నాయకులకు మరియు సెంట్రల్ యూనియన్ నాయకులకు మరియు స్థానిక ఉద్యోగ కుటుంబ సభ్యుల సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎన్జీవో ప్రెసిడెంట్గా టీఎన్జీవో ఉద్యోగుల సమస్యల సాధనలో నిరంతరంగా వెన్నంటి, కలసి పనిచేస్తానని జే శ్రీనివాసులు తెలియజేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది : మాజీ చైర్మన్ జి దేవీ ప్రసాద్

హైదరాబాద్ : తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని ,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు. ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాచారం ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్




శాఖలో కమీషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది డీలిమిటేషన్, మహిళా బిల్లును లింక్ చేశారని ఆరోపించారు. టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ మాట్లాడుతూ ఆరోపించారు.

# మక్తల్‌లో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్

మక్తల్, ఏప్రిల్ 18: మక్తల్ మున్సిపాలిటీలోని ఆరో వార్డుకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా శనివారం పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 9 గంటల వరకు 20.51 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా.. ఆరో వార్డులో బీజేపీ అభ్యర్థిగా చందాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి మహాదేవప్ప పోటీ చేశారు. కానీ ఎన్నికకు ఒక రోజు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఫిబ్రవరి 11న జరగాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. తిరిగి మక్తల్ మున్సిపాలిటీలోని ఆరో వార్డులో ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. బీజేపీ అభ్యర్థి ఎరుకలి



మహాదేవప్ప భార్య సత్తెమ్మ బీజేపీ నుంచి ఆరో వార్డు మున్సిపల్ అభ్యర్థిగా పోటీలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నుంచి బీరకాయలు మారెప్ప, బీఆర్ఎస్ నుంచి మొగులప్ప ఎన్నికల బరిలో ఉన్నారు.

# పూజ చేస్తుండగా నిప్పంటుకుని.. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మృతి



హైదరాబాద్ :హైదరాబాద్‌లోని బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణించారు. వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజు వారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలి ంది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

# మండుతున్న ఎండల్లో చల్లని కబురు, మూడు రోజులు వర్షాలు



హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థి తులు నెలకొన్నాయి. కొద్ది రోజులుగా ఎండ తీవ్రత పెరిగింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. మం డుతున్న ఎండల వేళ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. హైదరాబాద్ లోని పలు ప్రాం తాల్లో వర్షం కురుస్తోంది. కాగా.. నాలుగు రోజులు ఈ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఉప రితల ఆవర్తనం కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములతో కూడిన మెరుపులు - బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముందని అంచ నా గా వెల్లడించింది. వేడి, తేమ, అసౌకర్య మైన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. కాగా, రాయలసీమ ప్రాంతంలో సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకా శమ ంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ తాజా అలర్ట్ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది .రాబోయే 5 రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు వెల్లడించింది.

# బీర్ అమ్మకాల్లో బిగ్ ట్విస్ట్, ఇక కష్టమే

హైదరాబాద్ :వేసవి తీవ్రత పెరుగుతోంది. మద్యం అమ్మకాల్లో బీర్లకు డిమాండ్ అదే స్థాయిలో ఉంది. కొద్ది రోజు లుకా బీర్ సేల్స్ రికార్డు స్థాయిలో సాగుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో బీర్ల విక్రయాలు 22 శాతం మేర పెరిగాయి. నిరుడు మార్చిలో 39లక్షల బీర్ కేసులు అమ్ముడుపోగా.. ఈ మార్చిలో రికార్డు స్థాయిలో 50.78లక్షల కేసులు అమ్ముడ య్యాయి. గత ఐదేళ్లలో ఇవే అత్యధికం. కాగా.. వచ్చే నెలలో బీర్లకు కొరత ఏర్పడే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. వేసవిలో బీర్ల అమ్మ కాలు గణ నీయంగా పెరుగుతున్నాయి. కొత్త రికా ర్డులు నెలకొల్పుతున్నాయి. ఈ నెలలో ఇప్పటి వరకు 21లక్షల కేసుల విక్రయాలు జరగడం గమ నార్హం. ప్రస్తుతం రోజుకు సగటున 1.70 లక్షల నుంచి 1.80లక్షల వరకు బీరుకేసులు అమ్ముడుపోతున్నాయి.




జనవరి నుంచే బీర్ల అమ్మకాల్లో పెరుగుల కనిపించింది. నిరుడు జనవరిలో 31లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ జనవరిలో అవి 34 లక్షలకు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరిలో 28లక్షల కేసులు మాత్రమే అమ్ముడవగా.. ఈ సారి ఏకంగా 38లక్షల కేసుల విక్రయాలు జరిగాయి. ఎండలు ముదురుతుండటంతో ఫిబ్రవరి చివరి వారం నుంచి బీర్ల విక్రయాలు మరింత పెరిగాయి. మే నెలలో ఇంకా బీర్ల వాడకం పెరిగి.. నీటి కొరత ఏర్పడితే ఉత్పత్తి పడిపోయి బీర్లకు కొరత ఏర్పడే అవకాశం ఉందని ఎక్సైజ్‌శాఖ అంచనావేస్తోంది. బీర్ల తయారీ పరిశ్రమల్లో చాలా వరకు మంజీర నీటిపైనే ఆధారప డతాయి. ప్రస్తుతం ఆ నదిలో నీటిమట్టం భారీగా పడిపోయింది. దీంతో బీరు తయారీ యూనిట్లకు నీటి కష్టాలు మొదల య్యాయి. ఉత్పత్తి తగ్గితే.. డిమాండ్‌కు తగ్గ ట్టుగా సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడే అవ కాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎక్కడ కొరత లేకుండా మద్యం డిపోల నుంచి దుకా ణాలకు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు గత ఏడాదితో పోల్చితే.. 10 నుంచి 12 శాతం అదనపు ఉత్పత్తిని సాధించేలా ఎక్సైజ్‌శాఖ చర్యలు చేపట్టింది. సాధారణంగా ఉంచుతారు.

# ఆ విషయాన్ని సీఎం రేవంత్ ముందే ప్రకటించారు: వేముల వీరేశం

హైదరాబాద్, ఏప్రిల్ 18: మహిళల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర కాదా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ కుట్రలను రేవంత్ పసిగట్టి ఛేదిస్తున్నారన్నారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడంటూ కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నాయకుడు రేవంత్ అని అన్నారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ప్రభుత్వ విప్ తెలిపారు.

మోదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని



తెలిపారు. డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ మొదటి నుంచి చెప్పారని.. రెండు బిల్లులు కలిపి తెస్తే ఆగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని అన్నారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించారన్నారు. బీజేపీ కుట్రలను నివారించడంలో ఇండియా కూటమి విజయం సాధించిందని వీరేశం తెలిపారు. బీజేపీ కుట్రలను ఛేదించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు.

# సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం.. హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 18: మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రాజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించ ుకోలేకపోతున్నారని విమర్శించారు.'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కలలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు.

# ఎన్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్..


హైదరాబాద్ :బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావును హైదరాబాద్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనను గృహ నిర్బం ధంలో ఉంచారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం ఎదుట నిరసన ప్రదర్శనకు బీజేపీ పిలు పునిచ్చిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వట్లేదని తెలంగాణ బీజేపీ ఆరో పిస్తోంది. ఆయనతో పాటు మరికొందరు బీజేపీ నాయకులు హౌస్ అరెస్ట్ అయ న్యారు .131 రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేతలు నేడు ఆం దోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ ఉదయమే హైదరాబాద్ పోలీసులు రాంచందర్ రావు నివాసానికి చేరుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకున్నారు. గృహ నిర్బ ంధంలో ఉంచడాన్ని రాంచందర్ రావు తప్పు పట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనను తెలి యజేయా లని అనుకున్నామని, అయినా కాంగ్రెస్ ప్రభ ుత్వం తమను అణచివేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో పోలీసు రాజ్యం నడు స్తోందని మండిపడ్డారు. గృహ నిర్బంధాలు తమ గొంతుకను అడ్డుకోలేవని తేల్చి చెప్పారు. శుక్రవారం సాయంత్రం బీజేపీ



యువ మోర్చా నాయకులు హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని తప్పుపట్టారు. ఈ పరిణామాల మధ్య బీజేపీ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలను చేపట్టాలని నిర్ణయించింది. లింగ సమానత్వం దిశగా చారిత్రాత్మక ముందడుగును దిగుతున్నాయి.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికలు... మోగనున్న నగారా

హైదరాబాద్ :తెలంగాణలో జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీ), మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలో ఈ ఎన్నికలు జరిగే అవకాశముందని భావిస్తున్నారు. దీంతో మరోమారు రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగనుందని చర్చ నడు స్తుంది. ఈ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా, నామినేషన్లు కూడా మొదలయ్యాయి. అయితే, బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ విచారణ కారణంగా రాష్ట్ర హైకోర్టు అక్టోబరు 9న ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ



నిలిచిపోయింది. ఆ తర్వాత హైకోర్టు అనుమతితో గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. రిజర్వేషన్ల విధానం ప్రకటించిన అనంతరం, హైకోర్టు అనుమతితో మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. కాగా ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన (10.07.2025 నుండి 05.02. 2026 వరకు) జాబితాలోని అదనపు ఓటర్లను గుర్తించాలి. మండలాల వారీగా వారిని సంబంధిత పంచాయతీ, పోలింగ్ కేంద్రాల జాబితాల్లో జత చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారం ఆధారంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొం దించాలి. జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీ కరించాక, 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' (సీజీజీ) యూజర్ మాన్యువల్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు ఈ జాబితాలను అనుసంధానించాలని ఎస్ఈసీ పేర్కొంది. అయితే డేటాలో ఏవైనా వ్యత్యాసాలుంటే ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని అధికారులు సూచించారు. ఆమోదం అనంతరం గ్రామాల వారీగా ముసాయిదా జాబితాలు విడుదల వుతాయి. అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితా ప్రకటన, తదుపరి పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లు చేపడతారు. ఇక చివరిసారిగా 2019 మే 6, 10, 14 తేదీల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు ప్రకటించాక జూన్‌లో ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్‌లను ఎన్నుకున్నారు. గత ఏడాది జూన్‌తో వారి పదవీకాలం ముగియడంతో, అప్పటి నుండి ఆయా స్థానాల్లో ప్రత్యేకా ధికారుల పాలన కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే 566 జడ్పీటీసీ స్థానాలు (అదే సంఖ్యలో ఎంపీపీలు), 5,773 ఎంపీటీసీ స్థానాల ఎస్ఈసీకి సమర్పించింది.

# ఏప్రిల్‌లో మరింత ఎండలు.. రాత్రిపూటా తగ్గని ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా కనిపి స్తోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రి పూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ జారీ చేసింది.

# అన్నపై అస్త్రం సంధించిన షర్మిల: జగన్ దత్తపుత్రుడు



**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి 'అన్న-చెల్లెళ్ల' సవాల్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్, మహిళా బిల్లుల విషయంలో జగన్ అనుసరించిన వైఖరిని ఎండగట్టారు. దత్తపుత్రుడు జగన్ అసలు రంగు బయటపడిందని, విపక్షం ముసుగులో ఉన్న ఆయన నిజానికి ఆర్ఎస్ఎస్ పక్షపాతి అని షర్మిల విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా మోదీ గారిని జగన్ ఎందుకు మోస్తున్నారని ఆమె ప్రశ్నిం చారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా అని నిలదీశారు.జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి నుంచి, అక్రమ కేసుల నుంచి రక్షణ కోసమే బీజేపీతో అంటకాగుతున్నారని షర్మిల ఆరోపించారు. కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీ ముందు బానిసగా బ్రతుకుతున్నారని, అందుకే ఆ పార్టీ తెచ్చే బిల్లులకు 'గొరిల్లా' గుడ్డిగా తలాడిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోదీ గారి మెప్పు కోసం జగన్ గారు సొంతంగా 'కాకిలెక్కలు' అల్లుతున్నారని, విలువలకు తూట్లు పొడిచి మహానేత వైఎస్సార్ సిద్ధాంతాలను మంట గలిపినందుకు జగన్ గారే ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె సూచించారు. జగన్ చేసిన ఈ నీచపు పనులకు వైఎస్సార్ ఆత్మ నిజంగా ఘోషిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.దక్షిణాది రాష్ట్రాలకు వెన్నుపోటురాజ్యాంగానికి విఘాతం కలిగించే అక్రమ బిల్లులను విపక్షాలన్నీ అడ్డుకుని విజయం సాధిస్తే.. "ఏం సాధించారు?" అని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదమని షర్మిల అన్నారు. దొంగ బిల్లులకు ఓటేసి కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెలను గాయపరచడమే జగన్ సాధించిన గొప్పతనమా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల భావోద్వేగాలను అర్థం చేసుకోకుండా, ప్రతిపక్షంలో ఉండి కూడా అధికార పక్షానికి జై కొట్టడం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని విస్మయం వ్యక్తం చేశారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో లింక్ పెట్టడం జగన్ గారి అవివేకానికి నిదర్శనమని, ఇది ఆయన సొంత ఆలోచనా లేక మోదీ గారు ఆయన చేత చెప్పిస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు.

దత్తపుత్రుడు జగన్ ఏఎంయిఘ్రుఅ గారి తెర తొలగింది. బీజేపీతో పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైంది. విపక్షం ముసుగులో ఉన్నది సైతం పక్షమేనని నిజ నిర్ధారణ జరిగింది. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు ఎవరూ వ్యతిరేకం కాదని, అవనికి అగ్రతాంబూలం అందిస్తుంటే ఎవరికీ అభ్యంతరం లేదని షర్మిల స్పష్టం చేశారు. మహిళా బిల్లు 2023లోనే పాస్ అయ్యిందని, తాము అడ్డుకున్నది కేవలం మోదీ లాభం కోసం తెచ్చిన అక్రమ డీలిమిటేషన్ బిల్లును మాత్రమేనని వివరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ స్టాండ్ 'క్రిస్టల్ క్లియర్' అని చెబుతూ.. 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలని, కులగణన ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సంఖ్య తేలాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, ప్రస్తుత 543 స్థానాలకే తక్షణమే.

## ఆవును చంపిన పెద్ద పులి.. పోలవరం ప్రాంతంలో భయాందోళన



**ఏలూరు జిల్లా:** పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది.ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షిం చేం దుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరి స్తోందో తెలుసు కునేం దుకు అధికారులు చర్యలు చేపట్టారు.పులి సంచారం కారణంగా గ్రామస్తులు, అలాగే పోలవరం ప్రాజెక్ట్ కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అలాగే పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దటీజ్ నారా లోకేష్: చిన్నారి పునర్విక‌కు ఇంజెక్షన్



**అమరావతి** :చిన్నారి పునర్విక చిరునవ్వులు మళ్లీ పూశాయి. ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఏడాదిన్నర వయసున్న చిన్నారి పునర్విక మృత్యువును జయించింది. తెలుగు రాష్ట్రాల ప్రజల ఉదారత, ప్రభుత్వం అందించిన సాయ ంతో.. అసాధ్యం సుసాధ్యమైంది. అరుదైన, అత్యంత ప్రమాదకరమైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో మృత్యువు అంచుల్లో ఉన్న ఆ పాపను కాపాడుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు మంత్రి నారా లోకేష్ చూపిన చొరవ ఫలించింది. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసు పత్రిలో లోకేష్ సమక్షంలోనే వైద్యులు అమెరికా నుంచి తెప్పించిన రూ. 16 కోట్ల ఖరీదైన 'జోల్ జెన్ స్మా' ఇంజెక్షన్‌ను చిన్నారికి విజయవంతంగా ఇచ్చారు.కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతిల గారాల పట్టి పునర్విక. పుట్టిన ఆరు నెలలకే ఆ పాప శరీరంలో కదలికలు తగ్గిపోయాయి. పరీక్షలు చేయిస్తే అది టైప్-1' అని తేలింది. వెన్నెముక కండరాలు క్షీణించి, శ్వాస తీసుకోవడం కూడా కష్టమయ్యే ఈ వ్యాధికి చికిత్స ఒక్కటే.. అది రూ. 16 కోట్ల ఇంజెక్షన్. తండ్రి క్షవర వృత్తి కావడంతో అంత భారీ మొత్తం సమకూర్చడం అసాధ్యంగా మారింది.సోషల్ మీడియా వేదికగా పునర్విక కథ వైరల్ కావడంతో లక్షలాది మంది దాతలు స్పందించారు. ఒక్కొక్కరు తమకు తోచిన విధంగా సాయం చేయడంతో ఫిబ్రవరి నాటికి రూ. 10 కోట్లు సమకూరాయి. కానీ, ఇంకా రూ. 6 కోట్లు తక్కువయ్యాయి. పాప పరిస్థితి విషమిస్తుండటంతో తల్లిదండ్రులు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు.అన్నగా అండగా నిలిచిన లోకేష్.."పునర్విక బాధ్యత నాది.. ఆ చిట్టితల్లిని కాపాడుకుందాం" అంటూ మంత్రి లోకేష్ తక్షణమే స్పందించారు. కేవలం హామీ ఇవ్వడమే కాకుండా.. తక్కువైన రూ. 6 కోట్ల నిధులను తానే స్వయంగా సమీకరిస్తానని భరోసా ఇచ్చారు. అమెరికా నుంచి ఇంజెక్షన్ రప్పించేందుకు తన వ్యక్తిగత సిబ్బందిని రంగంలోకి దించారు. నోవార్టీస్ కంపెనీ, రెం ఋన్‌బో ఆసుపత్రి చేశారు.

## మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం: స్పీకర్ అయ్యన్న



**అమరావతి** :లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు. ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు. 'లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం దురదృష్టకరం. ప్రతిపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడం దారుణం. రాజకీయాల్లో మహిళలను ప్రోత్సహించాలని ఎన్టీఆర్ నాంది పలికారు. పురుషుల కంటే మహిళలే రాజకీయాల్లో గొప్పగా రాణిస్తారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయకూడదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఎంతో అవసరం. రాబోయే రోజుల్లోనైనా మహిళా బిల్లు గెలుస్తుందని ఆశిస్తున్నాను' అని సభాపతి అన్నారు.రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోసారి ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్‌కు స్పీకర్ అయ్యన్న అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలుపుతూ స్పీకర్ ఓ అధికారిక లేఖ రాశారు. హరివంశ్ నియామకం పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న కొనియాడారు.

## పేదలకు నాణ్యమైన భోజనమే అన్న క్యాంటీన్ల లక్ష్యం: హోంమంత్రి అనిత




**అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 18 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేశారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన భోజనం పెట్టడమే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లను కూడా రద్దు చేశారని ప్రస్తావించారు. పేదలకు భోజనాన్ని దూరం చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు (శనివారం) పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. పాయకరావుపేట పట్టణంలో రూ. 61 లక్షలతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభిం చారు .ప్రతిష్ఠాత్మకంగా అన్న క్యాంటీన్లు..స్థానికులతో కలిసి అనిత భోజనం చేశారు. భోజనాలు ఏలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. పాయకరావుపేట పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం చాలా వ్యాఖ్యానించారు.

# పూజారి ఇంట్లో పూజ గదిలో.. పడగ విప్పి బుసలు కొడుతున్న కాలనాగు



**అమలాపురం** :వేసవి తాపం మనుషులకే కాదు, మూగ జీవాలకు కూడా చుక్కలు చూపిస్తోంది. చల్ల దనం కోసం పాములు జనావాసాల్లోకి రావడం సహజమే అయినా.. కోనసీమ జిల్లాలో జరిగిన ఒక వింత ఘటన ఇప్పుడు భక్తులను విస్మ యానికి గురిచేస్తోంది. సాక్షాత్తు సీతారాముల విగ్రహాల చెంతకే ఆ నాగేంద్రుడు తరలిరావడం స్థాని కంగా పెను సంచలనంగా మారింది.అమలాపురం రూరల్ మండలం పేరులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఉన్న పూజారి గారి ఇంట్లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. నిత్యం ధూపదీప నైవేద్యాలతో వెలిగిపోయే పూజ గదిలోకి సైలెంట్‌గా ఒక భారీ తాచుపాము ప్రవేశి ంచింది. పూజ గదిలో ఉన్న సీతారాముల విగ్రహాల వద్దకు చేరుకున్న ఆ పాము.. పక్కనే ఉన్న ఒక రాగి చెంబులోకి దూరింది. కాసేపటికి చెంబులో నుండి పడగ విప్పి భీకరంగా బుసలు కొట్టడం మొద లుపెట్టింది. ఆ దృశ్యాన్ని చూసిన ఇంట్లోని వారు ఒక్కసారిగా హడలిపోయారు.చెంబులో నుంచి పడగ విప్పి చూస్తున్న ఆ నాగరాజును చూసి మొదట జనం భయపడినా, ఆ తర్వాత సీతారాముల వద్దకు సాక్షాత్తు సుబ్రహ్మణ్యేశ్వర స్వామియే విచ్చేశాడని భావించి భక్తితో నమస్కరించారు. అయితే, ఎప్పుడు ఏం జరు గుతుందో అన్న భయంతో వెంటనే ప్రముఖ స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించారు.

## పబ్లిసిటీ కోసం వైసీపీ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు: జనార్ధన్ రెడ్డి



**నంద్యాల జిల్లా, ఏప్రిల్ 18:** బనగానపల్లెలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. పట్టణంలోని వైఎస్సార్ బీసీ కాలనీలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాల పంపిణీకి అనువుగా చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా స్థానిక అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న ఈద్గాను అధికారులు తొల గించిన విషయంపై ఆయన వివరణ ఇచ్చా రు. అధికారికంగా ఆ నిర్మాణానికి ఎలాంటి అనుమతులూ లేకపోవడంతోనే తొలగించాల్సి వచ్చిందన్నారు. మరో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, సకల సౌకర్యాలతో ఈదగ్గాను నిర్మిస్తామని ముస్లిం మత పెద్దలకు మంత్రి హామీ ఇచ్చారు. మరో 15 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. 'ఈద్గా తొలగింపు అంశాన్ని స్థానిక వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యే రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను విమర్శించే స్థాయి, నా గురించి నైతికంగా మాట్లాడే హక్కు వారికి లేదు. పబ్లిసిటీ కోసం వైసీపీ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. బనగానపల్లె సెంటర్లో 2018లో మైనార్టీల కోసం షాదిఖానా నిర్మాణం చేపడితే అధికారంలోకి వచ్చాక నాటి వైసీపీ ఎమ్మెల్యే గాలికొదిలేశారు. ఊరిబయట కమ్యూనిటీ హాల్ నిర్మించి, అదే షాదీఖానా అని ముస్లిం సోదరులను మాజీ ప్రయత్నం చేశారు.

# ఆత్మగౌరవాన్ని అమ్ముకోవద్దు పవన్‌కు సవాల్ విసిరిన ప్రకాష్ రాజ్



**అమరావతి** :లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన అనంతరం అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ఏపీ మినహా ఇతర దక్షిణాది రాష్ట్రాలన్నీ తీవ్రంగా ప్రతిఘటించిన ఈ డిలిమిటేషన్ బిల్లుపై సభలో అధికార పక్షానికి చుక్కెదురైంది. బిల్లు ఆమోదం పొంద డానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో ఇది వీగిపో యింది. దీంతో విపక్షాల్లో హర్షా తిరేకాలు వ్యక్త మౌతోన్నాయి. బీజేపీయేతర పార్టీలు అధి కారంలో ఉన్న రాష్ట్రాల్లో జోష్ కనిపిస్తోంది .బిల్లు వీగిపోవడం పట్ల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడానికి లభించిన చారిత్రక అవకాశాన్ని ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ప్రజాస్వా మ్యా న్ని, మహిళా సాధికారతను పెంపొందించే సంస్కరణలను చేపట్టడం వారికి నచ్చట్లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు నిరాకరించడం ద్వారా ప్రతిపక్షాలు జాతీయ ప్రగతి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చాయని మండిపడ్డారు.బిల్లు వీగిపోవడం.. సంస్కరణలతో కూడిన సమగ్ర పాలన, లింగ సమానత్వం దిశగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సామాజిక ప్రగతికి ఫుల్ స్టాప్ పెట్టినట్టయిందని, దీనికి ప్రతిపక్షాలు పూర్తి బాధ్యతను వహించాలని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ చరిత్రాత్మక సంస్కరణకు మద్దతు ఇచ్చివుంటే మహిళా సాధికారత, ప్రజాస్వామ్య విలువల పట్ల సామూహిక నిబద్ధత నిస్సందేహంగా ప్రదర్శితం అయ్యేదని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ఎన్డీఏ మిత్రపక్షంగా తాము ఈ బిల్లును పార్లమెంటుకు తీసుకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజనరీ నాయకత్వాన్ని స్వాగతించామని గుర్తు చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందివుంటే కోట్లాదిమంది మహిళలకు గర్వకారణంగా నిలిచేదని, ప్రగతిశీల క్షణంగా నిలిచేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చట్టసభల్లో మహిళలు తమ అర్హతకు తగిన, బలోపేతమైన స్థానాన్ని పొందుతారని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ ట్వీట్ కు ఇఛ్చారు.


# మా సముద్రాన్ని కాపాడండి..



**రామాపురం:** బాపట్ల జిల్లాలోని వేటపాలెం మండలం రామాపురం సముద్రతీరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పర్యాటక అభివృద్ధి పేరుతో జరుగుతున్న కార్యకలాపాల పట్ల స్థానిక మత్స్యకారులు ఆందోళనకు దిగారు. తమ జీవనాధారమైన సముద్రాన్ని కాపాడాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ మేరకు మా సముద్రాన్ని రిసార్ట్స్ యజమానుల నుంచి, అధికారుల నుంచి కాపాడండి" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.కాగా గత నాలుగు రోజులుగా రామాపురం తీరంలో బోటింగ్ సదుపాయాల ఏర్పాటుకు వేగంగా పనులు సాగుతున్నాయి. ఒంగోలుకు చెందిన వ్యక్తి "దివే చీరాల ఎల్ఎల్‌పీ" పేరిట బోటింగ్ నిర్వహణకు అనుమతులు పొందినట్లు సమాచారం. స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారుల సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 19న బోటి ంగ్ ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని కూడా ప్రచారం ఉంది.

అయితే, ఈ పనులు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని మత్స్యకారులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హై టైడ్ లైన్ నుంచి 200 మీటర్ల పరిధిలో ఉన్న "నో డెవలప్‌మెంట్ జోన్"లోనే ఇసుక దిబ్బలను భారీ యంత్రాలతో తొలగించడం పర్యావరణానికి ముప్పుగా మారుతుందని వారు చెబుతున్నారు. ఈ ఇసుక దిబ్బలు సముద్ర అలల తీవ్రతను తగ్గించే సహజ రక్షణగా పనిచేస్తాయని నిపుణులు చెబు తున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.స్థానిక మత్స్యకారుల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ వల్ల వారి వేట మార్గాలు, పడవల నిల్వ ప్రదేశాలు దెబ్బతింటాయి. జీవనాధారం కోల్పోయే పరిస్థితి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. "పర్యాటక అభివృద్ధి పేరుతో మమ్మల్ని మా ప్రాంతాల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం జరుగుతోంది. మేము ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం మరింత ముదిరిన నేపథ్యంలో మత్స్యకార సంఘాల నాయకులు కూడా వీరికి మద్దతుగా నిలిచారు.మరోవైపు సోషల్ మీడియాలో ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకున్న సమయంలో నిర్వాహకులు భారీ యంత్రాలను వదిలి వెళ్లిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. దాంతో ఈ ప్రాజెక్ట్‌కు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## నిడదవోలు దువ్వాడ మధ్య మూడు, నాలుగు రైల్వేలైన్ల నిర్మాణానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్



**ఢిల్లీ, ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రైల్వేశాఖ ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అత్యంత రద్దీగా ఉండే చెన్నై-హౌరా ప్రధాన మార్గంలో భాగంగా, నిడదవోలు నుంచి దువ్వాడ వరకు మూడు, నాలుగో రైల్వేలైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి ఊపిరిపోస్తుందని భావిస్తున్నారు. ప్రధాన పోర్టులు..విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న సరుకు రవాణా సామర్థ్యం సుమారు 29.04 మెట్రిక్ టన్నుల మేర పెరుగుతుందని కేంద్ర రైల్వేశాఖ అంచనా వేసింది. బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, రసాయనిక ఎరువులు, ఆహార ధాన్యాలు, బాక్సైట్ వంటి సరుకుల రవాణా రెట్టింపు కానుంది.మౌలిక సదుపాయాలు అద్భుతం..ఈ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక ఇంజనీరింగ్ పనులు జరగనున్నాయి. గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన భారీ రైల్వే వంతెనను నిర్మించనున్నారు. 2.67 కిలోమీటర్ల వయాడక్ట్, 3 ప్రధాన బైపాస్ లైన్ల నిర్మాణం చేపట్ట నున్నారు. కొత్త అలైన్‌మెంట్ వల్ల ప్రస్తుత మార్గం కంటే దూరం సుమారు 8 కిలోమీటర్లు తగ్గుతుంది, ఇది ప్రయాణ చేస్తుంది.

# యుజ్వేంద్ర చాహల్ మెసేజ్ రచ్చ.. ఎట్టకేలకు నోరు విప్పిన తానియా

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఇన్‌స్టాగ్రామ్‌లో తనకు మెసేజ్ చేశాడంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న వార్తలపై నటి తానియా ఛటర్జీ ఎట్టకేలకు స్పందించారు. ఈ వివాదం ముదరుతున్న తరుణంలో ఆమె స్పందించడం విశేషం. చాహల్ తనకు మెసేజ్ పంపిన మాట వాస్తవమేనని.. అయితే దానిని తప్పుగా చిత్రీకరించి ఆయనను బదనాం చేయాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని తానియా ఛటర్జీ స్పష్టం చేశారు. అసలు వివాదం ఎలా మొదలైంది? ఇటీవల ఓ సందర్భంలో తానియా ఛటర్జీ పాపరాజీలకు తన మొబైల్ ఫోన్ చూపిస్తూ.. యుజ్వేంద్ర చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేశాడని వెల్లడించింది. ఆ వీడియో క్షణాల్లో వైరల్ కావడంతో క్రికెట్ అభిమానులు ఆమెపై మండిపడ్డారు. పబ్లిసిటీ కోసం ఓ సెలబ్రిటీ పరువు తీస్తున్నారంటూ నెటిజన్లు ఆమెను దారుణంగా ట్రోల్ చేశారు. దీనిపై స్పందించిన తానియా ఛటర్జీ.. "అది కేవలం ఒక సాధారణ మెసేజ్. అందులో వివాదానికి




తావు లేదు. దేశం కోసం ఆడే క్రీడాకారుల పట్ల నాకు ఎంతో గౌరవం ఉంది" అని పేర్కొన్నారు. యుజ్వేంద్ర చాహల్ తనను ఉద్దేశించి 'క్యూట్' అని మెసేజ్ చేశారని.. అప్పట్లో ఐపీఎల్ గురించి చర్చ జరుగుతున్న సమయంలో అది జరిగిందని తానియా ఛటర్జీ వివరించారు. ఓ ఇంటర్వ్యూలో మాటల మధ్యలో చాహల్ ప్రస్తావన వస్తే తనలో ఉన్న అమాయకత్వంతో ఆ విషయాన్ని దాచకుండా చెప్పేశానని ఆమె అన్నారు. "ఆయన నన్ను పొగిడారు, అది నాకు సంతోషాన్ని ఇచ్చింది. కేవలం ఒక ప్రశంసను పంచుకున్నాను తప్ప, ఇందులో పరువు నష్టం కలిగించే అంశం ఏముందో నాకు అర్థం కావడం లేదు" అని తానియా ఛటర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది 2023 నాటి పాత ముచ్చటఈ మెసేజ్‌లు ఇప్పటివి కావని.. 2023 సంవత్సరంలో జరిగినవని తానియా క్లారిటీ ఇచ్చారు. అప్పటికే చాహల్‌కు వివాహం జరిగిన విషయం అందరికీ తెలిసిందేనని, తనకు పబ్లిసిటీ కావాలనుకుంటే అప్పుడే దీనిని రచ్చ చేసేదాన్నని ఆమె గుర్తు చేశారు. "నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. ఆయన ఒక్కసారి కాదు, రెండుసార్లు మెసేజ్ చేశారు. నేను ఆ మెసేజ్‌లను చాలా ఆలస్యంగా చూశాను. దానిని ఇప్పుడు వివాదం చేయాల్సిన అవసరం లేదు" అని తానియా ఛటర్జీ స్పష్టం చేశారు. చట్టపరమైన చర్యలపై క్లారిటీఈ వివాదం పరువు నష్టం దావా వరకు వెళ్లే అవకాశం ఉందన్న వార్తలపై కూడా తానియా ఛటర్జీ స్పందించారు. ప్రస్తుతం తన న్యాయ వాదులు ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్నారని, వారి సూచన మేరకు తాను ఎక్కువ విషయాలు వెల్లడించడం లేదని చెప్పారు. 'గందీ బాత్', 'జాల్' వంటి వెబ్ సిరీస్‌ల ముగించారు.

# మ్యాచ్ లో ప్యాట్ కమ్మిన్స్ ఆడతాడా తేల్చేసిన




ఫిట్ నెస్ పరీక్షల కోసం స్వదేశానికి వెళ్లిన ఐపీఎల్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ త్వరలో జట్టుకు తిరిగి అందుబాటులోకి రాబోతున్నాడు. ఇప్పటికే పడుతూ లేస్తూ సాగుతున్న సన్ రైజర్స్ ప్రయాణం నేపథ్యంలో కమ్మిన్స్ తిరిగి వస్తే జట్టుకు ఎంతో ఉపయోగం ఉంటుందని ఫ్రాంచైజీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో కమ్మిన్స్ రాకపై ఉత్కంఠ నెలకొంది. ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్ తో హైదరాబాద్ లో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ కు కమ్మిన్స్ అందుబాటులో ఉంటాడా లేదా అన్న దానిపై జట్టు కోచ్ వెటోరీ క్లారిటీ ఇచ్చాడు. నిన్న జట్టుతో చేరిన ప్యాట్ కమ్మిన్స్ ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ కు అందుబాటులో ఉండటం లేదని కోచ్ వెటోరీ వెల్లడించాడు. తన పనిభారాన్ని, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటున్న కమిన్స్ ను ఈ నెల 25న రాజస్తాన్ రాయల్స్ తో జరిగే కీలక మ్యాచ్ లో ఆడించాలని సన్ రైజర్స్ భావిస్తోంది. అందుకే అప్పటివరకూ అతనికి తగినంత విశ్రాంతి నిచ్చి, ప్రాక్టీస్ చేయించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 25న జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్ లో కమ్మిన్స్ ఆడతాడని వెటోరీ ప్రకటించాడు. టోర్నమెంట్ చివర్లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే లక్ష్యంతో, సన్ రైజర్స్ కెప్టెన్ కమ్మిన్స్ ను జాగ్రత్తగా వాడుకోవాలని యాజమాన్యం భావిస్తోంది. కమ్మిన్స్ గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిలకడలేని ఆరంభాన్ని ఎదుర్కొంది. ముఖ్యంగా పేస్ బౌలింగ్ విభాగంలో ఇబ్బందులు పడుతున్న తరుణంలో తాజాగా యువ పేసర్లు ప్రఫుల్ హింజ్ , షకీబ్ హుస్సేన్‌ల ఆవిర్భావం సరైన సమయంలో జట్టుకు ఊపునిచ్చింది. రాజస్థాన్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఈ ఇద్దరూ నాలుగు వికెట్ల ప్రదర్శనతో సాయపడ్డారు.

# నెట్స్ లో సిక్సర్లు-గ్రౌండ్ లో తేలిపోతున్న 21 కోట్ల స్టార్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో తక్కువ రేట్లకు ఫ్రాంచైజీలు కొనుక్కున్న ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించడం, భారీగా రేట్లు పెట్టి కొన్న ప్లేయర్లు తేలిపోవడం ఎప్పటినుంచో జరుగుతూనే ఉంది. ఈ ఐపీఎల్ పరిస్థితులు అందుకు భిన్నంగా ఏమీ లేవు. చెన్నైలో ప్రశాంత్ వీర్, కోల్ కతాలో కామెరూన్ గ్రీన్, లక్నోలో రిషబ్ పంత్ ఈ లిస్ట్ లో ఉన్నారు. వీరితో పాటు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోనే మరో బ్యాటర్ నికోలస్ పూరన్ కూడా చేరిపోయాడు. లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ నికోలస్ పూరన్ .. ఈ సీజన్‌లో పేలవ ఫామ్‌ను ఎదుర్కొంటున్నాడు. 21 కోట్లకు లక్నో కొనుక్కున్న ఈ విండీస్ బ్యాట్స్ మెన్ వరుసగా విఫలమవుతున్నాడు. దీంతో అభిమానుల్లో పూరన్ పై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇలాంటి సమయంలో అభిమానుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు నికోలస్ పూరన్ నెట్స్ లో సిక్స్ లు కొడుతున్న వీడియోను లక్నో సూపర్ జెయింట్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీన్ని చూసిన ఫ్యాన్స్ మరింత ట్రోలింగ్ చేస్తున్నారు. పూరన్.. ఐదు మ్యాచ్‌లలో 8.40 సగటు, 76.36 స్ట్రైక్ రేట్‌తో కేవలం 42 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సీజన్‌లో పూరన్ అత్యధిక స్కోరు ఇప్పటివరకు 19 మాత్రమే. తాజాగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్ లో లక్నో ఐదు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో ఫ్యాన్స్ లక్నో షేర్ చేసిన వీడియోపై ట్రోలింగ్ మొదలుపెట్టేశారు. నెట్స్ లో సిక్స్ లు కొట్టడం కాదు గ్రౌండ్ లో కొట్టాలిగా అని కొందరు,

# పాకిస్థాన్ క్రికెట్‌లో భారీ మార్పులు.. ప్రధాన కోచ్‌గా మాజీ కెప్టెన్..

ఈమధ్య కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఘోరంగా విఫలవుతున్న పాకిస్థాన్ జట్టును గాడీలో పెట్టేందుకు ఆ దేశ బోర్డు భారీ మార్పులు చేసింది. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌తో టీమ్‌కు పూర్వవైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో కొత్త కోచింగ్ సిబ్బందిని నియమించింది. జూనియర్ స్థాయిలో కోచ్‌గా విజయవంతమైన మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ హెడ్‌కోచ్‌గా తీసుకుంది. ఇక బౌలింగ్ కోచ్‌గా మాజీ పేసర్ ఉమర్ గుల్, బ్యాటింగ్ యూనిట్‌కు శిక్షకుడిగా అసద్ షఫిక్‌లకు బాధ్యతలు అప్పగించింది.

పాకిస్థాన్ జట్టు రెండు టెస్టుల కోసం మే నెలలో బంగ్లాదేశ్ వెళ్లనుంది. ఈ పర్యటనతో టీమ్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో కోచింగ్ యూనిట్‌ను మాజీ ఆటగాళ్లతో నింపేసింది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు. అలాఅనీ ఈసారి విదేశీయులకు అవకాశమివ్వలేదు. మూడుకు మూడు స్థానాలను తమ జట్టు మాజీ క్రికెటర్లకే పాక్ బోర్డు కట్టబెట్టింది. ఛాంపియన్స్ ట్రో2017ఫీ కట్టబెట్టిన, అనుభవజ్ఞుడైన సర్ఫరాజ్ అహ్మద్‌ను ప్రధాన కోచ్‌గా నియవించింది పీసీబీ. అతడికి సహాయకులుగా.. అఫ్గనిస్థాన్ బౌలర్లకు మెలకువలు నేర్పిన ఉమర్ గుల్ (బౌలింగ్ కోచ్), అసద్ షఫిక్(బ్యాటింగ్ కోచ్)లు నియమితులయ్యారు. ఒకప్పుడు సీనియర్ జట్టుకు కలిసి ఆడిన ఈ ముగ్గురు ఇప్పుడు కోచ్‌లుగా ఆటగాళ్లను సానబెట్టేందుకు సిద్ధమవుతున్నారు. బంగ్లాదేశ్ సిరీస్‌తోనే వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. సొంతగడ్డపై బెబ్బెలిలా గర్జించే బంగ్లాను ఓడించడమే సర్ఫరాజ్, అసద్, ఉమర్ గుల్ వ్యూహాలు సిద్ధం చేయనున్నారు. ఈ సిరీస్‌తో నలుగురు కుర్రాళు సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయబోతున్నారు. పాకిస్థాన్ టెస్టు స్క్వాడ్ : షాన్





మసూద్(కెప్టెన్), అబ్దుల్లా ఫజల్, అమద్ బట్, అజాన్ అవైస్, బాబర్ ఆజాం, హసన్ అలీ, ఇమామ్ ఉల్ హక్, ఖుర్రం షహజాద్, మొహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ రిజ్వాన్(వికెట్ కీపర్), ముహమ్మద్ ఘాజీ ఘోరీ(వికెట్ కీపర్), నొమన్ అలీ, సాజిద్ ఖాన్, సల్మాన్ అఘా, సాద్ షకీల్, షాహీన్ అఫ్రిది. భారత జట్టుపై అరంగేట్రం

కరాచీలో జన్మించిన సర్ఫరాజ్ అండర్-19 వరల్డ్‌కప్ హీరోగా సీనియర్ జట్టులోకి వచ్చాడు. వికెట్ కీపర్, బ్యాటర్‌గా 2007లో భారత జట్టుపై వన్డేల్లో అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ కెరీర్ దాదాపు ఇరవయ్యేళ్లు సాగింది. మొత్తంగా 54 టెస్టులు, 117 వన్డేలు, 61 టీ20లు ఆడాడు. వికెట్ కీపర్‌గా రాణించి 315 క్యాచ్‌లు పట్టిన అతడు.. 56 మందిని స్టంపౌట్ చేశాడు. కెప్టెన్‌గా సర్ఫరాజ్ జట్టును అద్భుతంగా నడిపాడు. అతడి సారథ్యంలోనే పాక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియాను ఓడించి విజేతగా అవతరించింది.

# రూపాయికి బంగారం: డిజిటల్ గోల్డ్ వెనుకున్న అసలు రిస్క్

భారతీయులకు బంగారం అంటే కేవలం లోహం కాదు, అదొక సెంటిమెంట్. పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనడం మనకు ఆచారంగా వస్తోంది. అయితే, మీరు కేవలం 'పెట్టుబడి' కోసమే బంగారం కొనాలనుకుంటే మాత్రం కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బంగారం కొనే పద్ధతిని బట్టే మీ లాభాలు ఆధారపడి ఉం టాయి. సాంప్రదాయకంగా మనం కొనే బంగారు నగలు పెట్టుబడిగా చూస్తే అంత సమర్థవంతమైనవి కావు. దీనికి ప్రధాన కారణం 'తయారీ ఛార్జీలు' మిరా మనీ అనలిస్ట్ రోహన్ గోయల్ ప్రకారం, డిజైన్‌ను బట్టి 8% నుండి 25% వరకు మేకింగ్ ఛార్జీలు ఉంటాయి. దీనికి తోడు 3% జీఎస్టీ అదనం. అంటే, మీరు బంగారం కొన్నప్పుడే అసలు ధర కంటే 10-25% ఎక్కువ చెల్లిస్తున్నారు. మీరు తిరిగి అమ్మేటప్పుడు ఈ




మేకింగ్ ఛార్జీలు, పన్నులు తిరిగి రావు. అందుకే నగలను 'వినియోగ వస్తువు'గా చూడాలి తప్ప, స్వచ్ఛమైన ఇన్వెస్ట్‌మెంట్‌గా కాదు. ఇటీవల పేటీఎం అమెజాన్ వంటి యాప్‌ల ద్వారా కేవలం ఒక్క రూపాయికే బంగారం కొనే 'డిజిటల్ గోల్డ్' ట్రెండ్ నడుస్తోంది. దీనివల్ల నిల్వ చేసే సమస్య ఉండదు, సురక్షితమైన వాల్ట్‌లలో మీ బంగారం భద్రంగా ఉంటుంది. అయితే, ఇందులో ఒక పెద్ద మైనస్ ఉంది. డిజిటల్ బంగారం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఏ నియంత్రణ వ్యవస్థ పరిధిలో లేదు. ఇది భద్రత మరియు పారదర్శకతపై ఆందోళనలను పెంచుతుంది. చిన్న మొత్తంలో పొదుపు చేయడానికి ఇది బాగున్నా, భారీ పెట్టుబడులకు ఇది కొంత రిస్క్‌తో కూడుకున్నది. మీరు స్టాక్ మార్కెట్ ద్వారా బంగారం ధరను ట్రాక్ చేయాలనుకుంటే 'గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు' (జుఖీం) ఉత్తమ ఎంపిక. ఇవి సెబీ (రాజుదీ×) పర్యవేక్షణలో ఉండటం వల్ల అత్యంత పారదర్శకంగా ఉంటాయి. నిల్వ సమస్య లేదు, స్వచ్ఛత గురించి ఆందోళన అవసరం లేదు.

బ్యాంక్‌బజార్ సీఈఓ అధిల్ శెట్టి మాట్లాడుతూ, నగలను అమ్మేటప్పుడు మేకింగ్ ఛార్జీల నష్టం ఉంటుంది కాబట్టి, మార్కెట్ ధరను నేరుగా ప్రతిబింబించే జుఖీలే మేలని సూచించారు. మరోవైపు, అగ్‌మాంట్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ రేనిషా చైనాని ఉత్తమమని ఆమె పేర్కొన్నారు.

# పవర్ ప్లేలో నిప్పులు చెరిగిన భువనేశ్వర్.. కష్టాల్లో ఢిల్లీ..



చిన్నస్వామి స్టేడియంలో కొత్త బంతితో ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్(3-9) నిప్పులు చెరిగాడు. 176 పరుగుల ఛేదనలో మొదటి ఓవర్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చాడు భువి. ఓపెనర్ పథుమ్ నిశాంక(1)ను ఎల్బీగా వెనక్కి పంపిన ఈ సీనియర్ బౌలర్.. ఆ తర్వాతి ఓవర్లో రెండు వికెట్లతో ఢిల్లీని ఒత్తిడిలో పడేశాడు. ఇంప్యాక్ట్ సబ్ కరుణ్ నాయర్(5), ఈ సీజన్‌లో దంచేస్తున్న కుర్రాడు సమీర్ రిజ్వీ(2)ను పెవిలియన్ పంపిన భువనేశ్వర్ ఆర్సీబీకి అదిరే ఆరంభమిచ్చాడు. ఆర్సీబీని 175కే కట్టడి చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు తొలి ఓవర్లోనే ఊహించని ఝలక్ ఇచ్చాడు భువనేశ్వర్ (3-9). తొలి ఓవర్లోనే డేంజరస్ పథుమ్ నిశాంక(1)ను వికెటల్ ముందు దొరకబుచ్చుకున్న ఈ స్వింగ్ కింగ్.. తన రెండో ఓవర్లో ఢిల్లీని మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఇంప్యాక్ట్ సబ్ కరుణ్ నాయర్(5), సమీర్ రిజ్వీ(2)లను ఔట్ చేసిన భువి.. బెంగళూరుకు అవకాశాలు సృష్టించాడు. అయితే.. ఆరం భం లోనే మూడు వికెట్లు పడిన ఢిల్లీని కేఎల్ రాహుల్(31 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(9 నాట ౌట్) ఆదుకునే పనిలో ఉన్నారు. హేజిల్‌వుడ్ వేసిన ఓవర్లో రెచ్చిపోయిన బర్త్ డే బాయ్ దాటించాడు.

# సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో సఫారీ పేసర్.. పటిష్టంగా బౌలింగ్ దళం..




పంతొమ్మిదో సీజన్‌లో బ్యాటర్లే కాదు బౌలర్ల ప్రదర్శనతోనూ విజయాలు సాధిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ స్క్వాడ్‌లోకి కొత్త పేసర్ వచ్చాడు. గాయంతో టోర్నీకి దూరమైన డేవిడ్ పైన్ స్థానంలో గెరాల్డ్ కొయెట్జీ సన్‌రైజర్స్ తీసుకుంది. పొట్టి ఫార్మాట్‌లో రాణిస్తున్న ఈ సఫారీ పేసర్‌కు స్వాగతం పలుకుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది యాజమాన్యం. గతంలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ఆడిన కొయేట్జీ ఈసారి ఆరెంజ్ ఆర్మీ జెర్సీతో నిప్పులు చెరిగేందుకు సిద్ధమవుతున్నాడు. ఐపీఎల్-19లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కుర్ర బౌలర్లు దుమ్మురేపుతున్నారు. సీనియర్లు హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కాట్‌లు విఫలమవుతున్నా.. మేమున్నామంటూ రాజస్థాన్ రాయల్స్‌పై మ్యాచ్ విజేతలుగా అవతరించారు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్. ఇప్పుడు వీరికి తోడుగా రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా చేయి వేయబోతున్నాడు. ఫిట్‌నెస్ సాధించిన ప్యాట్ సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో చేరడం ఖాయమైన వేళ.. గాయపడిన పైన్ స్థానంలో గెరాల్డ్ కొయెట్జీతో ఒప్ప ందం చేసుకుంది ఫ్రాంఛైజీ. ఇదివరకూ ముంబై, గుజరాత్ జట్లకు పటిష్టంగా మారింది.

# 8 వేల మంది ఇంటికే టెక్ ప్రపంచానికి మెటా షాక్

టెక్ దిగ్గజం మెటా తన ఉద్యోగులకు మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు, కృత్రిమ మేధస్సు (ూ×) రంగంలో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ఏకంగా 16,000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. రాయిటర్స్ నివేదిక ప్రకారం, ఈ భారీ ఉద్వాసన ప్రక్రియ వచ్చే నెల నుంచే ప్రారంభం కానుంది. ఇది మెటా యొక్క గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 10 శాతానికి సమానం కావడం గమనార్హం.

ఈ ఉద్యోగ కోతల పర్వం మే 20న ప్రారంభం కానుంది. మొదటి దశలోనే సుమారు 8,000 మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. 2026 చివరి నాటికి మొత్తం 16,000 మందిని తొలగించాలని కంపెనీ భావిస్తోంది. గతంలో 2022-23 మధ్య కాలంలో మెటా ఇప్పటికే 21,000 మందిని తొలగించింది. ఆ కాలాన్ని మార్క్ జుకర్‌బర్గ్ "సమర్థత సంవత్సరం"గా అభివర్ణించగా, తాజా కోతలు కంపెనీని పూర్తిగా 'ఏఐ ఆధారిత సంస్థ'గా మార్చే ప్రక్రియలో భాగమని తెలుస్తోంది.

ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ, పెట్టుబడుల విషయంలో మాత్రం మెటా వెనక్కి తగ్గడం లేదు. ఈ ఏడాది కృత్రిమ మేధస్సు విస్తరణ కోసం సుమారు ?135 బిలియన్ల (దాదాపు ?11 లక్షల కోట్లు) భారీ మూలధన వ్యయాన్ని కేటాయిస్తోంది. జనరేటివ్ ఏఐ టూల్స్, మెషిన్ లెర్నింగ్ సిస్టమ్స్, అధునాతన చిప్‌లు మరియు భారీ డేటా సెంటర్ల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనుంది. అంటే, మనుషుల కంటే యంత్రాల తెలివితేటలకే మెటా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టమవుతోంది.


టెక్ రంగమంతా ఇదే బాట.. 73,000




మందికి పైగా ఉద్వాసనకేవలం మెటా మాత్రమే కాదు, గూగుల్, అమెజాన్ వంటి దిగ్గజాలు కూడా ఇదే దారిలో నడుస్తున్నాయి. ఇటీవలే అమెజాన్ తన కార్పొరేట్ విభాగంలో 30,000 మందిని (10%) తొలగించింది. ఝుఎశీటటం.టఎఱ గణాంకాల ప్రకారం, 2026లో ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 95 కంపెనీలు సుమారు 73,000 మంది సాంకేతిక ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. టెక్ కంపెనీలు ఇప్పుడు 'సాధారణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల' కంటే 'ఏఐ స్పెషలిస్టుల' కోసం, స్వయంప్రతిపత్త వ్యవస్థల కోసం వేట మొదలుపెట్టాయి. ఉద్యోగుల పునర్వ్యవస్థీకరణప్రస్తుతం మెటా తన ఇంటర్నల్ టీమ్స్‌ను ఏఐ ప్రాధాన్యతలకు అనుగుణంగా మారుస్తోంది. సాధారణ కోడింగ్ చేసే ఇంజనీర్లను పక్కన పెట్టి, క్లిష్టమైన పనులను నిర్వహించగల స్వయంప్రతిపత్త వ్యవస్థల ప్రాజెక్టులకు నిపుణులను కేటాయిస్తోంది. ఏఐ ఉత్పత్తుల విడుదలను వేగవంతం చేయడానికి ప్రత్యేక విభాగాలను కూడా సృష్టించింది. ఈ పరిణామాలు టెక్ రంగంలో కొత్త నైపుణ్యాల అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

# బౌలింగ్ మార్కర్‌ను విసిరేశాడు.. తీవ్ర వత్తిడిలో బుమ్రా..

ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ సీజన్‌లో ముంబై జట్టు వరుస ఓటములు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు బుమ్రా ఈ సీజన్‌లో ఒక్క వికెట్ కూడా తన ఖాతాలో వేసుకోలేదు. అయితే ఆ ఫ్రస్టేషన్ బుమ్రాలో కనిపించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు తెలిసిపోయింది. ఓ దశలో బౌలింగ్ మార్కర్‌ను బుమ్రా విసిరేశాడు. ఆవేశాన్ని తట్టుకోలేక బౌలింగ్ మార్కర్‌ను విసిరేసినట్లు ఆ వీడియో ద్వారా అర్థమవుతోంది. ఈ ఘటనకు చెందిన ఓ ప్రైవేటు వీడియో రిలీజైంది. బౌలింగ్ మార్కర్‌ను విసిరేసి చాలా ఆగ్రహంగా అరిచినట్లు కూడా ఆ వీడియోలో ఉన్నది. అలాగే గ్రౌండ్‌లోనే ఉన్న మరో మార్కర్‌ను కూడా తన కాళ్లతో గట్టిగా తన్నాడు. బుమ్రా తీవ్ర అసహనంతో ఉన్న సమయంలో.. క్రీజ్‌లో టిమ్ డేవిడ్ బ్యాటింగ్ చేస్తున్నట్లు ఆ వీడియోలో కనిపించింది. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 240 రన్స్ చేయగా, ముంబై కేవలం 222 రన్స్ మాత్రమే చేసి ఓటమిపాలైంది. అయితే ఆ మ్యాచ్‌లో బుమ్రా తన 4 ఓవర్లలో 35 రన్స్ ఇచ్చాడు. కానీ వికెట్ తీయలేకపోయాడు. బుమ్రా తాను



ఆడిన 5 మ్యాచుల్లో ఒక్క వికెట్ కూడా తీయకపోవడం వల్ల ఫ్రస్టేషన్‌కు గురై ఉంటాడని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. బౌలింగ్ మార్కర్‌ను విసిరేసిన చూడాల్సిందే.

# పాత నోట్లు ఇప్పుడు కూడా మార్చుకోవచ్చా

ఇంట్లో అటక మీదో, పాత పెట్టెల్లోనో పాత రూ.500, రూ.1000 నోట్లు దొరికాయా? వాటిని ఇప్పుడు మార్చుకోవచ్చంటూ ఎవరైనా మీకు మెసేజ్ పంపారా? అయితే ఒక్క నిమిషం ఆగండి. ఆ వార్త నిజం కాదు, అచ్చంగా ఒక పెద్ద 'ఫేక్ న్యూస్'. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత నోట్ల మార్పిడికి కొత్త మార్గదర్శకాలు ఇచ్చిందంటూ నెట్టింట జరుగుతున్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారిక సంస్థ 'ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో' తీవ్రంగా ఖండించింది. గత కొన్ని రోజులుగా వాట్సాప్, ఫేస్‌బుక్ గ్రూపుల్లో ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. అందులో "ఆర్బీఐ కొత్త రూల్స్ తెచ్చింది.. పాత నోట్లు ఉన్నవారు మళ్ళీ బ్యాంకుల్లో



మార్చుకోవచ్చు" అనే సారాంశంతో కూడిన తప్పుడు ప్రకటన కనిపిస్తోంది. 2016 నవంబర్ 8న ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం తర్వాత, గడువు ముగిసి చాలా కాలమై నప్పటికీ.. ఇలాంటి వార్తలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయి.

# జూనియర్ ఎన్టీఆర్ కోసం ధనుష్‌ను వదిలేసిన హీరోయిన్


దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కడ చూసినా రుక్మిణి వసంత్ పేరే వినిపిస్తోంది. 'సప్త సాగరదాచె ఎల్లో' సినిమాతో కుర్రకారు గుండెల్లో తిష్ట వేసిన ఈ కన్నడ కస్తూరి, ఇప్పుడు పాన్ ఇండియా లెవల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. అయితే, ఒకేసారి ఇద్దరు అగ్ర హీరోల సినిమాల్లో అవకాశం వచ్చింది. కానీ అందులో ఒకరిని మాత్రమే ఎంచుకోవాల్సి రావడంతో ఈ బ్యూటీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదగాలంటే కేవలం అందం, అభినయం ఉంటే సరిపోదు.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే నేర్పు కూడా ఉండాలి. ప్రస్తుతం నటి రుక్మిణి వసంత్ సరిగ్గా ఇదే చేస్తోంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, కోలీవుడ్ స్టార్ ధనుష్.. ఈ ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తే, ఆమె ఎన్టీఆర్ వైపు మొగ్గు చూపింది. తెలుగు, తమిళం, కన్నడ పరిశ్రమల్లో ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ గా మారింది.

ధనుష్ సరసన సారా అర్జున్‌ప్రస్తుతం రుక్మిణి వసంత్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'డ్రాగన్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ షెడ్యూల్స్ అనుకున్న దానికంటే ఆలస్యం



కావడంతో, ఎన్టీఆర్ సినిమాకు అదనపు డేట్లు అవసరమయ్యాయి. ఈ క్రమంలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చింది. ధనుష్ కొత్త ప్రాజెక్ట్ నుంచి రుక్మిణి తప్పుకోవడంతో, ఆ లక్కీ ఛాన్స్ 'పొన్నియిన్ సెల్వన్', 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్‌ను వరించింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించిన సారా, ఇప్పుడు ధనుష్ సరసన హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. తెలుగులో 'యుఫోరియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సారాకు ఇది కెరీర్ పరంగా పెద్ద బ్రేక్ అని చెప్పవచ్చు. ఎన్టీఆర్ సినిమా కోసం ధనుష్ వంటి హీరో సినిమాను వదులుకోవడం ఒక రకంగా రిస్క్ అనిపించినా, రుక్మిణి లెక్కలు వేరేలా ఉన్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి చిత్రాలతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రశాంత్ నీల్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తే, ఆ గుర్తింపు దేశవ్యాప్తంగా వస్తుందని ఆమె నమ్మకం. 'కాంతార' సినిమాలతో ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రుక్మిణి, ఇప్పుడు 'డ్రాగన్'తో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తోంది. ప్రస్తుతం నేషనల్ క్రష్‌గా ఉన్న రష్మిక మందన్నకు గట్టి పోటీ ఇచ్చే సత్తా ఉన్న హీరోయిన్ రుక్మిణి అని సినీ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. రుక్మిణి చేతిలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. శివకార్తికేయన్ సరసన ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వస్తున్న సినిమాలో కూడా నటిస్తోంది. ఒకవైపు కమర్షియల్ సక్సెస్, మరోవైపు స్టార్ హీరోల సినిమాలతో ఈ అమ్మడు తన భవిష్యత్తును చాలా చక్కగా ప్లాన్ చేసుకుంది.

## రవిబాబు 'రేజర్' ట్రైలర్ విడుదల.. మే 8న థియేటర్లలోకి రానున్న యాక్షన్ థ్రిల్లర్




టాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు రవిబాబు స్వీయ దర్శకత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తూ రూపొందించిన చిత్రం 'రేజర్' ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. క్రైమ్ మరియు యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే.. ఈ చిత్ర కథాంశం ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఓ వ్యక్తి శక్తివంతమైన రాజకీయ మరియు నేర వ్యవస్థతో చేసే పోరాటం చుట్టూ తిరుగుతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రవిబాబు అత్యంత భయంకరంగా, రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెం చేశారు. అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా ట్రైలర్‌లోని యాక్షన్ సన్నివేశాలు చాలా ఉద్వేగభరితంగా మరియు హింసాత్మకంగా ఉండబోతున్నాయని స్పష్ట మవుతోంది. గతంలో 'అవును', 'నచ్చావులే' వంటి వైవిధ్యమైన చిత్రాలను అందించిన రవిబాబు, ఈసారి కూడా ఒక సరికొత్త ప్రయోగానికి సిద్ధ మయ్యారు. మరోవైపు ఈ చిత్రం విడుదల తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. మే 8వ తేదీ రవి బాబు తండ్రి, దివంగత ప్రముఖ నటుడు చలపతిరావు గారి జయంతి కావడంతో, ఆయన జ్ఞాపకార్థం అదే రోజున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు.

ఈ చిత్రాన్ని సురేష్ బాబు సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంయుక్తంగా నిర్మించాయి.

## 'ఓం శాంతి ఓం' వీడియోను షేర్ చేసిన ఆస్కార్ అకాడమీ.. షారుఖ్ ఖాన్ ఎమోషనల్



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. 17 ఏళ్ల క్రితం విడుదలైన ఆయన బ్లాక్ బస్టర్ మూవీ 'ఓం శాంతి ఓం' లోని ఐకానిక్ డైలాగ్ వీడియోను ఆస్కార్ అకాడమీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయగా.. దీనిపై షారుఖ్ ఖాన్ తనదైన శైలిలో స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అకాడమీ షేర్ చేసిన వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో రీ–షేర్ చేస్తూ.. "ఓం చెప్పిన స్పీచ్‌తో నన్ను పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్లినందుకు ధన్యవాదాలు అకాడమీ. ఇప్పుడు నేను నిజంగానే ఈ లోకానికి రాజునని భావిస్తున్నాను. హా హా.. అంటూ సరదాగా రాసుకొచ్చారు. ఈ అరుదైన గౌరవంపై సినిమా దర్శకురాలు ఫరా ఖాన్ కూడా సంతోషం వ్యక్తం చేశారు. నాకు ఈ పోస్ట్‌ను పంపిన ప్రతి ఒక్కరికీ, అలాగే అకాడమీకి ధన్యవాదాలు. 'పిక్చర్ అబీ బాకీ హై మేరే దోస్త్' (సినిమా ఇంకా మిగిలే ఉంది మిత్రమా) అంటూ సినిమాలోని ఫేమస్ డైలాగ్‌ను ఆమె గుర్తు చేశారు. షారుఖ్ ఖాన్ హీరోగా ఫరా ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2007లో విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాతోనే దీపికా పదుకొణె బాలీవుడ్‌కి ఎంట్రీ ఇవ్వగా.. ఈ సినిమాకు దీపికా రూపాయి పారితోషికం తీసుకోవడం విశేషం. మరోవైపు షారుఖ్ ఖాన్ ప్రస్తుతం తన రాబోయే భారీ చిత్రం 'కింగ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 24, 2026న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. ఇందులో షారుఖ్‌తో పాటు అభిషేక్ బచ్చన్, దీపికా పదుకొణె మరియు ఆయన కుమార్తె సుహానా ఖాన్ కూడా నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా పోస్టర్స్ షారుఖ్‌ను సరికొత్త మాస్ లుక్‌లో చూపిస్తూ అంచనాలను పెంచేశాయి.


## పర్సనాలిటీ రైట్స్ కోసం కోర్టుకు అల్లు అర్జున్: ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

తన వ్యక్తిత్వ హక్కులను కాపాడుకునేందుకు ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటోలు, గొంతు మరియు వ్యక్తిగత లక్షణాలను తన అనుమతి లేకుండా వాణిజ్య పరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అల్లు అర్జున్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ సందర్భంగా.. అల్లు అర్జున్ తరఫున సీనియర్ అడ్వకేట్ స్వాతి సుకుమార్ వాదనలు వినిపిస్తూ, కొందరు వ్యక్తులు నటుడి చిత్రాలను ఉపయోగించి వస్తువులను విక్రయించడమే కాకుండా, అభ్యంతరకరమైన పోర్నోగ్రాఫిక్ కంటెంట్‌లో కూడా ఆయన



పోలికలను వాడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 'ఫేక్ కాల్ పుష్ప' అనే మొబైల్ యాప్ ద్వారా అల్లు అర్జున్ ఏఐ రూపంతో వీడియో కాల్ మాట్లాడవచ్చని ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల సామాన్య ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది నటుడి ప్రతిష్ఠను దెబ్బతీయడంతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని ఆమె వాదించారు. కాగా, ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న ఫ్రాంక్లీ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, తమ సంస్థ కేవలం ఒక మధ్యవర్తి మాత్రమేనని, ఫిర్యాదు అందిన వెంటనే సదరు లింకులను తొలగించామని వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారానికి సంబంధించి మూడు రోజుల్లోగా పూర్తిస్థాయి కంప్లయన్స్ రిపోర్టును సమర్పించాలని సదరు సంస్థను ఆదేశించింది. దీనివల్ల సెలబ్రిటీల వ్యక్తిగత హక్కుల రక్షణలో ఈ తీర్పు కీలకంగా మారనుంది.

## 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ.. క్రేజీగా అనౌన్స్‌మెంట్ పోస్టర్




టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తన తదుపరి చిత్రాన్ని 'హాయ్ నాన్న' ఫేమ్ యువ దర్శకుడు శౌర్యువ్‌తో చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులను రంగంలోకి దించుతున్నట్లు విజయ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్ కోసం హాలీవుడ్ విజువల్ ఎఫెక్ట్స్ నిపుణుడు ఎరిక్ దర్స్ట్, అంతర్జాతీయ సినిమాటోగ్రాఫర్ అలెజాండ్రో మార్టినెజ్, ప్రముఖ ఎడిటర్ ప్రవీణ్ ఆంటోనీ, ఆర్ట్ డైరెక్టర్ సురేష్ సెల్వరాజన్ మరియు కాస్ట్యూమ్ డిజైనర్ సచిన్ లోవలేకర్ వంటి హేమాహేమీలు పనిచేయబోతున్నారు. 'ఖుషి' చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు కూడా బాణీలు కడుతున్నాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ భావోద్వేగంగా స్పందిస్తూ, శౌర్యువ్ అద్భుతమైన ఊహాశక్తితో తెరకెక్కుతున్న ఈ సినిమా చాలా సవాల్‌తో కూడుకున్నదని, దీనికోసం తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శౌర్యువ్ మొదటి చిత్రం 'హాయ్ నాన్న' క్లాస్ మూవీగా గుర్తింపు పొందగా, ఈ కొత్త చిత్రం దానికి పూర్తి భిన్నంగా భారీ యాక్షన్ ఎపిసోడ్లతో గ్లోబల్ వెల్లడించింది.

## సిద్ధార్థ్ అదితి ప్రేమకథ మరోసారి వైరల్ .. పుట్టినరోజు శుభాకాంక్షలతో ఆకట్టుకున్న స్టార్ జంట

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచిన స్టార్ జంట సిద్ధార్థ్ -- అదితి రావు హైదరి మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యారు. ప్రేమతో ప్రారంభమైన వీరి బంధం వివాహంతో మరింత బలపడగా, పెళ్లి తర్వాత కూడా ఈ జంట అన్యోన్యతతో అభిమానులను ఆకట్టుకుంటోంది. పెళ్లి తర్వాత వీరిద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో హుందాగా, సంతోషంగా గడుపు తున్నారు. ముఖ్యంగా సిద్ధార్థ్ తన భార్య అదితిపై చూపించే ప్రేమ, గౌరవం తరచూ ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది. పబ్లిక్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో కూడా అదితి గురించి మాట్లాడటం ద్వారా ఆమెకు తన జీవితంలో ఉన్న ప్రాధాన్యతను వెల్లడిస్తున్నాడు.



సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా అదితి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఎంతో ప్రత్యేకంగా ఆయనను "మ్యానికార్న్" అంటూ పిలుస్తూ చేసిన శుభాకాంక్షలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ పిలుపు వెనుక వారి మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం, ప్రేమను ప్రతిబింబిస్తోందని నెటిజన్లు అభిప్రాయ ఁపడుతున్నారు. అదితి తన పోస్ట్‌లో సిద్ధార్థ్‌ను సూర్యుడితో పోలుస్తూ, "నా జీవితానికి వెలుగు నీవే, నా నవ్వుల వెనుక కారణం నీవే" అంటూ భావోద్వేగంగా వర్ణించారు. ఆమె షేర్ చేసిన అందమైన ఫోటోలు ఈ జంట మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత స్పష్టంగా చూపించాయి. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, సినీ ప్రముఖులు సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ జంట ఇలాగే కలకాలం సంతో షంగా ఉండాలని కోరుకుం టున్నారు. సంప్రదాయబద్ధంగా ఒక పురాతన ఆలయంలో వివాహం చేసుకున్న ఈ జంట, గ్లామర్ ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలోనూ ఆదర్శ దంపతులుగా నిలుస్తున్నారు. ఒకరి నొకరు అర్థం చేసుకుంటూ, గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్న వీరి బంధం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. కెరీర్ విషయానికి వస్తే, అదితి ప్రస్తుతం 'పరివారిక్ మనురంజన్', 'లయనెస్' వంటి హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. మరోవైపు సిద్ధార్థ్ 'పరమ్ సుందరి' తర్వాత 'వివాన్ -- ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. అయితే ఇటీవల ఆయనకు అవకాశాలు కొంత తగ్గినప్పటికీ, తనదైన శైలిలో మళ్లీ రీ–ఎంట్రీ ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## ముగ్గురు భామల మధ్య ఆయుష్మాన్.. ఆకట్టుకుంటున్న 'పతి పత్నీ ఔర్ వో డో' ఫస్ట్ లుక్ పోస్టర్




బాలీవుడ్ విలక్షణ నటుడు ఆయుష్మాన్ ఖురానా కథానాయకుడిగా రూపొందుతున్న 'పతి పత్నీ ఔర్ వో డో' చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. శనివారం మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు, విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. 2019లో కార్తీక్ ఆర్యన్ హీరోగా వచ్చి సూపర్ హిట్ సాధించిన 'పతి పత్నీ ఔర్ వో' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రాబోతుంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ఆయుష్మాన్ ఖురానా 'ప్రజాపతి పాండే' అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఖాకీ యూనిఫాంలో ఉన్న ఆయన, ఒక బంగారు రంగు నెట్‌లో చిక్కుకుని భయంతో ఉండగా, పక్కనే ఒక పెద్ద చిరుతపులి ప్రశాంతంగా కూర్చుని ఉండటం పోస్టర్‌పై ఆసక్తిని రేకెత్తిస్తోంది. "శికారీ ఖుద్ హోగయా శికార్! (వేటగాడే స్వయంగా వేటగా మారాడు) అంటూ ఆయుష్మాన్ ఈ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచు కున్నారు. ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్టులో ఆయుష్మాన్ సరసన సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. వీరి ముగ్గురి వలన ప్రజాపతి పాండే జీవితం ఎలాంటి గందరగోళంలో పడింది అనే అంశంపై ఈ చిత్రం ఉండబోతోంది. టీ–సిరీస్ మరియు బి.ఆర్. స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్ వచ్చే ఏడాది మే 15, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో వచ్చిన మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన నేపథ్యంలో, ఇప్పుడు ఆయుష్మాన్ తన మార్క్ కామెడీ ఎదురుచూస్తున్నాయి.

## ప్రకాష్ రాజ్‌కు నాగబాబు స్ట్రాంగ్ కౌంటర్.. హిందూ ధర్మాన్ని కించపరచడం హేతువాదం కాదు



ఇటీవల ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాష్ రాజ్, రాముడు మరియు లక్ష్మణుడు ఉత్తర భారతం నుంచి వచ్చి దక్షిణాదిలో రావణుడి పొలంలో పండ్లు తిన్నారని, ఆ విషయంపైనే వివాదం చెలరేగిందంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో నాగబాబు స్పందిస్తూ, తనను తాను క్రైస్తవ నాస్తికుడిగా చెప్పుకునే ప్రకాష్ రాజ్, తన తల్లి అంత్యక్రియల సమయంలో ఆమె విశ్వాసాలను గౌరవించినట్లే కోట్లాది మంది భక్తుల నమ్మకాలను కూడా గౌరవించాలని హితవు పలికారు. నాస్తికత్వం అంటే దేవుళ్లను లేదా భక్తులను కించపరచడం కాదని, అది ఒక హేతుబద్ధమైన ఆలోచనా విధానమని స్పష్టం చేసిన నాగబాబు, నాస్తిక వాదాన్ని కూడా గౌరవించే గొప్ప సంప్రదాయం కలిగిన హిందూ ధర్మాన్ని తృణీకరించడం హేతుబద్ధత అనిపించుకోదని, అది కేవలం అగౌరవపరచడమేనని మండిపడ్డారు. ఇతర దేశాల్లో ఇటువంటి వ్యాఖ్యలు చేసి ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చేదని హెచ్చరించిన ఆయన, కనీస గౌరవం లేని ప్రకాష్ రాజ్ వంటి వ్యక్తులతో భవిష్యత్తులో తాను వాదించబోనని సూటిగా వ్యాఖ్యానించారు. భిన్నమైన నమ్మక వ్యవ స్థలను గౌరవించడమే నిజమైన బాధ్యత మరియు హేతుబద్ధతకు చేశారు.

## ముహూర్తం కుదిరింది.. పట్టాలెక్కిన సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి ప్రాజెక్ట్




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ నేడు పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్–ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**